



# సూర్య
నేటి దినపత్రిక

www.suryaa.com

# ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 30-6-2025 పేజీలు: 13



# యమ్మీ.. యమ్మీ.. విశాఖ.!

- ఫుడ్ అండ్ బేవరేజెస్ వ్యాపారంలో పైపైకి
- కోవిడ్ తర్వాత కోలుకుంటున్న రెస్టారెంట్లు, హోటళ్లు
- 2020-21 నాటికి రూ.3150 కోట్లు వ్యాపారం
- 2022-23లో రూ.5104 కోట్లు..
- 2023-24లో 5,300 కోట్లు..
- 2024-25లో సుమారు రూ.6 వేల కోట్ల వృద్ధి
- కొత్త రుచులకు ఓటేస్తున్న విశాఖ వాసులు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

ఆహా ఏమి రుచి.. అంటూ.. విశాఖ వాసులు క్రేజీ టేస్ట్‌ల వైపు అడుగులు వేస్తున్నారు. సంప్రదాయ వంటకాల నుంచి ఇటాలియన్ వరకూ.. సౌత్ ఇండియన్ నుంచి చైనీస్ వరకూ.. డిష్ ఏదైనా.. దిల్‌ఖుష్‌గా ఎంజాయ్ చేస్తూ.. రుచి చూస్తున్నారు. అందుకే.. విశాఖలో ఫుడ్ అండ్ బేవరేజెస్ వ్యాపారం మూడు బిర్యానీలు.. ఆరు స్టార్టర్లుగా వెలిగిపోతోంది. కోవిడ్ నుంచి కోలుకున్నప్పటికీ.. గత రెండుళ్ల వరకు స్తబ్ధుగానే ఉన్న ఫుడ్ బిజినెస్.. ఇపుడు ఒక్కసారిగా క్రమంగా దూసుకుపోతోంది. వైజాగ్ ప్రజలకు కొత్త రుచుల్ని అందించేందుకు అనేక రెస్టారెంట్స్ కూడా నగరం వైపు క్యూ కడుతున్నాయి. ఒకప్పుడు ఏదైనా కొత్త డిష్ తయారు చేయాలంటే కాస్తా శ్రమించేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. పర్యాటక స్వర్గధామంగా భాసిల్లుతున్న నగరంలో రోజుకో రెస్టారెంట్ పుట్టుకొస్తోంది. దేశ, విదేశాల ఫుడ్ మెనూ అంతా నగరం నలుమూలల ఘుమఘుమల్ని వ్యాపింపజేస్తున్నాయి. వైజాగ్‌లో ఫుడ్ లవర్స్‌కు కావల్సిన విధంగా.. రెస్టారెంట్లలో సౌతిండియన్, నార్త్ ఇండియన్ డిషెస్‌తో పాటు చైనీస్, ఇటాలియన్, మెక్సికో, ఫ్రెంచ్, ఆఫ్ఘన్.. ఇలా.. భిన్నమైన టేస్ట్‌లు నగర ప్రజల నోరూరిస్తున్నాయి. ఒకప్పుడు రెస్టారెంట్స్‌కి ఫ్యామిలీతో వీకెండ్స్‌లో వెళ్లేవారు. కానీ.. ఇప్పుడు వారంలో నాలుగైదు రోజులు హోటల్ రుచుల్ని ఎంజాయ్ చేస్తున్నారు.

### పెరుగుతున్న రెస్టారెంట్స్...

నగరంలో ఫుడ్ అండ్ బెవరేజెస్ రెస్టారెంట్స్ హోటల్స్ క్రమంగా పెరుగుతున్నాయి. కోవిడ్ సమయంలో చిన్న చిన్న రెస్టారెంట్లు మూతపడ్డాయి. కస్టమర్లు లేక.. వెలవెలబోయిన హోటల్ రంగం.. కష్టాల్లో కూరుకుపోయాయి. కోవిడ్ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత.. క్రమంగా ఒక్కో రెస్టారెంట్ తెరుచుకుంటూ.. కస్టమర్లని ఆకట్టుకునేందుకు విభిన్న ప్రయత్నాలు చేస్తూ.. ఇప్పుడు నిలదొక్కుకున్నాయి. వ్యాపారం పెరిగినప్పటికీ.. కోవిడ్ ముందు ఉన్నన్ని ఫుడ్ అండ్ బెవరేజెస్(ఎఫ్ అండ్ బీ) వ్యాపారం పెరిగినా.. రెస్టారెంట్ల సంఖ్య మాత్రం ఇంకా ఆ స్థాయికి చేరుకోలేదు. కోవిడ్ సమయంతో పోలిస్తే.. ఇప్పటి వరకూ (తరువాయి 2వ పేజీలో)

## విశాఖలో
# సీపీ మార్కు పాలన..



- నేటితో ఏడాది కాలం పూర్తి..అనేక మార్పులు
- పోలీసు శాఖలో ప్రక్షాళనకు చర్యలు
- కొందరి అధికారులపై సస్పెన్షన్ వేటు
- నిజాయితీలో గొప్ప పేరు
- ఆరోపణలు ఎదుర్కొంటున్న మరికొందరిపై సవతి ప్రేమ
- అవినీతి అవరోపణలు ఉన్న సీఐలపై చర్యలు శూన్యం
- పోలీసు శాఖలోనే సీపీకి వ్యతిరేకంగా ఉన్న 80 శాతం మంది సిబ్బంది..!!
- సీపీని బదిలీ చేయించేందుకు ప్రయత్నాలు

6వ పేజీలో

## రేపటి నుంచి తత్కాల్
# టికెట్‌లకు కొత్త రూల్స్
## ఆధార్‌తో అనుసంధానం చేయనున్న రైల్వే



**విశాఖపట్నం, జూన్ 29, మేజర్ న్యూస్ :** జూలై 1వ తేదీ నుంచి తత్కాల్ టికెట్ బుకింగ్స్ నిబంధనల్లో కొత్త మార్పులు రానున్నాయి. ఈ మేరకు భారతీయ రైల్వే శర వేగంగా సాఫ్టవేర్‌ను మారుస్తోంది. ఐఆర్ సీటీసీ వెబ్ సైట్ లేదా ఐఆర్‌సీటీసీ యాప్ ద్వారా తత్కాల్ టికెట్స్ బుకింగ్ చేసుకోవాలంటే ఆధార్ వెరిఫికేషన్ తప్పని సరికానుంది. జూల్కె 15వ తేదీ నుంచి వన్ ట్కెమ్ పాస్‌వర్డ్ తప్పని సరి కానుంది. టికెట్లు బుకింగ్ చేసుకునే సమయంలో ప్రయాణికుల ఫోన్లకు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేస్తేనే టికెట్లు బుక్ అవుతాయి. ఈ మేరకు రైల్వే బుకింగ్ కౌంటరర్లలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. బుకింగ్ విండో ఓపెన్ అయిన 30 నిమిషాల్లోనే టికెట్లు బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఏసీ క్లాస్ తత్కాల్ టికెట్లు ఉదయం 10 నుంచి 10.30 వరకు మాత్రమే బుక్ చేసుకోవాలి. నాన్ ఏసీ తత్కాల్ టికెట్లు 11 నుంచి 11.30 వరకు మాత్రమే బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. జనరల్ ప్రయాణీకులకు ఆయా వేళల్లో రిజర్వేషన్ టికెట్లు జారీ చేయడం ఆపి తత్కాల్ టికెట్లను జారీ చేసేస్తారు. అంటే ప్రతీ రోజు ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకూ తత్కాల్ టికెట్లు మాత్రమే బుకింగ్ కౌంటర్లలో హడావిడి ఉండనుంది. ఆ తర్వాత మిగిలిన తేదీల్లో ప్రయాణించే వారికి టికెట్లు అందజేస్తారు. అందుకు తగ్గట్టుగా రైల్వే కమర్షియల్ విభాగ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



## జోన్ 2 టౌన్ ప్లానింగ్‌లో
# అవినీతి జలగలు

- మధురవాడ టౌన్ ప్లానింగ్లో భారీగా అక్రమ నిర్మాణాలు
- రెసిడెన్షియల్ ప్లాన్లతో కొనసాగుతున్న అడ్డగోలు నిర్మాణాలు
- స్టేడియం జాతీయ రహదారి పక్కన అక్రమ నిర్మాణం..!
- రహదారి నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ నిర్మాణం
- షాడో ఎమ్మెల్యే పేరుతో అనధికార నిర్మాణం జోరు
- ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోని అధికారులు
- జోన్- 2లో కింద స్థాయి సిబ్బందిదే హవా
- ఏసీబీ దృష్టి సారిస్తే అధికారులు బాగోతం వెలుగులోకి



2వ పేజీలో

# జోన్ 2 టౌన్ ప్లానింగ్‌లో అవినీతి జలగలు..!!

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

జీవీఎంసీ జోన్- 2 లో మధురవాడ కేంద్రంగా పలు అక్రమ నిర్మాణాలు అడ్డగా మారింది. మధురవాడ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలో కూడా ఈ నిర్మాణాల జోరు కనిపిస్తుంది. ముఖ్యంగా 5, 6, 7,8 వార్డులలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. స్టేడియం ప్రధాన రహదారి మార్గంలో ఎటువంటి అనుమతులు లేకుండా తాత్కాలిక కమర్షియల్ నిర్మాణం చెపెట్టేశారు. జోన్ టూ టౌన్ ప్లానింగ్ అధికారులు అనధికారిక ప్లాన్లను మంజూరు చేసి విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చేసారనే ఆరోపణలు ఉన్నాయి. స్థానిక షాడో ఎమ్మెల్యే అండదండలు పుష్కలంగా ఉండడంతో అధికారులు చూసి చూడనట్ల గా వ్యవహరిస్తున్నారు. ఈ అక్రమ కమర్షియల్ నిర్మాణంలో లక్షలాది రూపాయలు చేతులు మారాయని బహిరంగ ఆరోపణలు వచ్చిపడుతున్నాయి. జీవీఎంసీ కమిషనర్ అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. కానీ వాస్తవంగా ఆయన హెచ్చరికలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆయన ఆదేశాలను కింద స్థాయి సిబ్బందే పట్టించుకోవడం లేదు. ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నప్పటికీ కూడా ఏ అధికారి కూడా స్పందించడం లేదు. వచ్చిన ఫిర్యాదులను బుట్ట దాఖలు చేస్తున్నారు. అధికారుల తీరు వలన ప్రభుత్వ ఆదాయానికి కూడా భారీ గండిపడుతుంది. కొందరు నిర్మాణదారులు నియమ నిబంధనలను పక్కనపెట్టి అధికారుల సహకారంతో ఎటువంటి ప్లాను లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఎవరైనా నిలదీసి అడిగితే తమకు ఇంటి ప్లాను మంజూరు అయిందని చెబుతూ తప్పించుకుంటున్నారు. మరికొందరు అధికారులు మంజూరు చేసిన నకిలీ ఇంటి ప్లాను చూపించి తమ పని చేసుకుని పోతున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హయాములోను, గత వైసీపీ ప్రభుత్వం హయాంలోనూ కబ్జాదారులు దర్జాగా ప్రభుత్వ భూములను కాజేస్తునేఉన్నారు. కబ్జా చేసిన భూములకు తప్పుడు పత్రాలు చూపించి అవి తమకి చెందినవి గా చూపిస్తున్నారు. తర్వాత అక్కడ అనధికారికంగా ఎటువంటి అనుమతులు పొందకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారుల సహకారం ఉంటే ఏమైనా చేయొచ్చు అనేదానికి స్టేడియం ఎదురుగా చేపడుతున్న అక్రమ నిర్మాణమే నిదర్శనం.

**కొనసాగుతున్న అవినీతి..**

జోన్-2 లో నియమ నిబంధనలకు పాతరేస్తూ ఎన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. 5, 6,7, వార్డులలో అయితే ఇక చెప్పక్కర్లేదు. ఈ వార్డులలో పెద్ద ఎత్తున అక్రమాలు కొనసాగుతున్నాయి. ఇక్కడ అక్రమ ప్లాన్ లతో యథేచ్ఛగా భవన నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. రెసిడెన్షియల్ ప్లాన్ల తో ఇక్కడ భారీగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఉన్నతాధికారుల పేర్లు చెప్పి కిందిస్థాయి సిబ్బంది అడ్డంగా దోచేస్తున్నారు. అధికారులకు నిర్మాణ దారులకు బ్రోకర్లు మధ్య వర్తిత్వం చేస్తున్నారు. టిపిఓ కనుసన్నల్లో జోన్-2 లో భారీ అవినీతి దందా కొనసాగుతుందని ఆరోపణలు పెద్దఎత్తున వెల్లువెత్తుతున్నాయి. సచివాలయ సిబ్బంది కూడా వీరికి సహకరిస్తు ఉండటం విశేషం.

**పట్టించుకోని అధికారులు..**

ఇక్కడ అధికారులకు అన్ని వివరాలు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అడ్డగోలు నిర్మాణాల వల్ల ఇక్కడ పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయి. జోన్-2 అవినీతిలో కూరుకు పోవడంతో ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలు, భారీ భవంతులు వెలుస్తున్నాయి. నియమ నిబంధనలకు పాతరేస్తూ రెసిడెన్షియల్ ప్లాన్లతో భారీగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కమిషనర్ తొంగిచూడని పరిస్థితి నెలకొంది. అక్రమ ప్లాన్లతో ఈ నిర్మాణాలు సాగిస్తున్న వారికి అధికారులు పరోక్షంగా సహకరిస్తు ఉండటంతో నిర్మాణదారులు ఇష్టానుసారంగా రెచ్చిపోతూ భారీ భవంతులను నిర్మిస్తున్నారు.

**లంచాల మత్తులో అధికారులు..**

అధికారులు లంచాలు దిగమింగి నిర్మాణ దారులకు కొమ్ము కాస్తున్నారు.

దీంతో ఈ ప్రాంతాలలో ఇబ్బడిముబ్బడిగా నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి టిపిఓ సహకరించడం వలనే తాము ఈ నిర్మాణాలు చేపడుతున్నట్లు పలువురు బాహాటంగానే చెబుతున్నారు. అధికారుల చేతి వాటంతో భవనాలు,కమర్షియల్ బిల్డింగ్ ల నిర్మాణాల జోరందుకున్నాయి. లంచాలకు అలవాటు పడ్డ అధికారులు నిర్మాణ దారులకు ఉచిత సలహాలు ఇస్తూ అడ్డంగా ఎలా నిర్మాణాలు చేపట్టాలో తెలియజేస్తున్నారు. ప్రతి నిర్మాణం దగ్గర నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చును చూసుకొని దానికి తగినట్లుగా తమ వాటాను డిమాండ్ చేస్తున్నారు. కింద స్థాయి సిబ్బంది నుంచి పైన ఉన్న అధికారులకు కూడా వారి స్థాయికి తగినట్లుగా వాటాలు వెళ్తుంటాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రధాన కమిషనర్ దృష్టి సారించి అక్రమ తాత్కాలిక నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ అప్పారావుని సన్మానించిన గ్రీన్ బెల్ట్ సభ్యులు



**బొబ్బిలి, జూన్ 29, మేజర్ న్యూస్:** మెడికల్ కౌన్సిల్ లో ఎథిక్స్ కమిటీ సభ్యునిగా నియమితులైన బొబ్బిలి కంటే ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ కె వి అప్పారావు ని బొబ్బిలి గ్రీన్ బెల్ట్ సొసైటీ ప్రతినిధులు ఆదివారం సత్కరించి అభినందనలు తెలిపారు. సొసైటీ అధ్యక్షులు ఎస్ వి రమణ మూర్తి మాట్లాడుతూ కంటి వైద్య నిపుణులు డాక్టర్ అప్పారావు మన బొబ్బిలి ప్రాంతంలో ఉండడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ గౌరునాయుడు, కృష్ణ దాస్, సీర సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం చదవడం మాకిష్టం.. పుస్తక పఠనం ఎంతో ఇష్టం



**తెర్లాం, జూన్ 29 (మేజర్ న్యూస్):** స్థానిక గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం అన్న కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి నిర్వహించారు ఆదివారం జరిగిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు నిరుద్యోగ యువత పాల్గొని పుస్తక పఠనాన్ని చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి కలిగి జ్ఞానం కోసం కాకుండా ఉన్నత విద్యను కొనసాగించేందుకు పుస్తక పఠనం ఎంతో మేలు అని సూచించారు అలాగే ఖాళీ సమయాల్లో గ్రంథాలయానికి వచ్చి కావలసిన పుస్తకాలను తీసుకుని పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను సద్విని చేసుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఆయనతోపాటు క్రాఫ్ట్ ఉపాధ్యాయులు కె. విస్సూ పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, జూన్ 29, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మంగళగిరిలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. సహచర ఎమ్మెల్యేలు, ఎంపీలు, టిడిపి సీనియర్ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర, పార్టీ అధినేత చంద్ర బాబు మార్గనిర్దేశకత్వాన్ని, ఆలోచనలను వారితో పంచుకున్నారు. గత ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లి కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు కలుగుతున్న లాభాలను ప్రచారం చేయాల్సి ఉందని పేర్కొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## యమ్మీ.. యమ్మీ.. విశాఖ

500 వరకూ ఎఫ్ అండ్ బీ యూనిట్స్, రెస్టారెంట్స్ ఇంకా తక్కువగానే ఉన్నాయని ది ఇండియన్ వాచ్ సంస్థ నివేదికలో వెల్లడించింది. అయితే.. సేల్స్ మాత్రం.. గణనీయంగా పెరిగాయి. కోవిడ్ సమయంతో పోలిస్తే.. రూ.2 వేల కోట్లకు పైగా వ్యాపారాలు పెరగడం విశేషం.

**కొత్త రుచుల్ని ట్రై చేద్దాం..**

నగరంలో ఎక్కడైనా కొత్త రెస్టారెంట్, హెూటల్ ప్రారంభమైతే చాలు.. అక్కడ ఫుడ్ ఎలా ఉంది..? టేస్ట్‌లో బెస్ట్‌గా ఉంటుందా.. ఏఏ వెరైటీస్ ఆఫర్ చేస్తున్నారు.. ఇలాంటి వాటిపై వైజాగ్ ఫుడీస్‌లో ఎక్కువ క్యూరియాసిటీ కనిపిస్తోంది. కొత్త రుచుల్ని ఆస్వాదించేందుకు సిటిజన్స్ ఆసక్తి చూపిస్తున్నారు. చవులూరించే ఇటాలియన్ వంటకాలు, నోరూరించే మెక్సికన్ రుచులు, హాయ్‌గా టేస్ట్‌ని అందించే థాయ్ స్పెషల్స్.. అదిరిపోయే అరేబియన్, హాట్ హాట్ ఆఫ్ఘన్ టేస్ట్‌లు ఎక్కడ దొరుకుతాయోనని సెర్చ్ చేస్తున్నారు. నోరూరించే ఏ టేస్టీఫుడ్‌ని అయినా.. ఫుడీస్ ట్రై చేసేస్తున్నారు. నగర ప్రజల అభిరుచుల మేరకు కొత్త వెరైటీలని ఫుడ్డీలకు అందించడమే తమ మొదటి విజయమంటూ పలు రెస్టారెంట్‌లు ఆకట్టుకుంటున్నాయి. ఏ దేశంలో.. ఏ కొత్త డిష్ వచ్చినా.. వైజాగ్ ఫుడ్ ప్రియులకు పరిచయం చేసేందుకు పోటీ పడుతుండటంతో.. త్వరలోనే ఈ వ్యాపారం మరింత వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు.

**నగరంలో ఫుడ్ అండ్ బెవరేజెస్, రెస్టారెంట్స్**

| సంవత్సరం | యూనిట్స్ | వ్యాపారం(రూ.కోట్లలో) |
|---|---|---|
| 2019-2020 | 4529 | 5,661 |
| 2020-21 | 4750 | 3,150 |
| 2021-22 | 3987 | 3,588 |
| 2022-23 | 4250 | 5,104 |
| 2023-24 | 4430 | 5,300 |
| 2024-25 | 5100 | 6,000 |

## జులై 1న లక్ష చామంతులతో జగన్నాధునికి పూలంగిసేవ



**విజయనగరం టౌన్, జూన్ 29, మేజర్ న్యూస్:** రథ యాత్ర లో భాగంగా జూలై 1మంగళవారం జగన్నాథ బలభద్ర సుభద్ర లకు లక్ష చామంతి పూలతో అఖండ పూలంగిసేవ నిర్వహించబోతున్నట్లు మందిరం పర్యవేక్షకుడు బొడ్డు వెంకటేశ్వర ప్రసాద్ (బొడ్డు పండు) తెలిపారు. ఆదివారం హుకుంపేట గుండిచా మందిరం వద్ద విలేఖర్లతో మాట్లాడుతూ రథ యాత్ర మహెూత్సవంలలో భాగంగా 5వరోజు మంగళవారం వివిధ కార్యక్రమంలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. లక్ష చామంతి పువ్వులతో అఖండ పూలంగి సేవ, భగవద్గీత 18అధ్యాయముల పారాయణం, విష్ణు సహస్రనామాలు, సుందరకాండ పారాయణం జరుగుతుందన్నారు. సాయంత్రం 4గంటలకు తిరువీధి ఉత్సవం, శీలవిరుపు ఉత్సవం నిర్వహిస్తామని బొడ్డు పండు తెలిపారు. ఈ సందర్బంగా పూలంగి సేవ కరపత్రంలు విడుదల చేశారు. భక్తులకోసం రథ యాత్ర తొమ్మిది రోజులు వివిధ సాంస్కృతిక కార్యక్రమంలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జూలై 5 శనివారం మారు రథాయాత్ర సందర్బంగా మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ స్వామి వారిని మేళ తాళాలతో అంగరంగ వైభవంగా గుండిచా మందిరం నుండి శ్రీ మన్నార్ రాజగోపాలస్వామి వారి దేవాలయం వరకు ఊరేగింపు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మందిరం ప్రధాన అర్చకులు ఫణిహారం మణిబాబు, చక్రవర్తి ఆచార్యులు, బొడ్డు పద్మజ, నారాయణం లక్ష్మణరావు, గుడూరు సురేష్, కట్టమూరి రత్నారావు, బొడ్డు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.




## సప్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# పోస్టర్ ఆవిష్కరణ



**సబ్బవరం, జూన్ 29, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం పెద్ద గొల్లల పాలెం గ్రామంలో ఉన్న సప్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తేదీ 30/06/2025 అనగా సోమవారం నాడు వేదాడే నిర్వహించడం జరుగుతుంది దీనికి సంబంధించిన పోస్టర్ విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షుడు మరియు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు చేతుల మీదగా పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఇందల రమణ , బి.ఏ.రావు(అడ్వకేట్) తదితరులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ

– సీఐ స్వామి నాయుడు



**కశింకోట, జూన్ 29, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాల దృష్ట్యా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు కశింకోట, పోలీస్ స్టేషన్ సిఐ అల్లు స్వామినాయుడు శనివారం రాత్రి స్వామి నాయుడు, ఎస్ఐ కే లక్ష్మణరావు వారి సిబ్బంది సహాయంతో కశింకోట, మండలం లో స్పెషల్ డ్రైవ్ చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో బైక్ హెల్మెట్ పెట్టుకోకపోయినా, వాహనాలు అతివేగంగా నడిపిన వారికి, అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై, సీట్ బెల్ట్, యూనిఫామ్ ధరించని వాహన డ్రైవర్ల పై జరిమానా విధించారు. వాహనదారులకు రోడ్డు ప్రమాదాల దృష్ట్యా జాగ్రత్తలు, అవగాహన కల్పించారు.

# వీధి రోడ్డులా.. నీటి గుంతలా..!



**నక్కపల్లి, జూన్ 29, మేజర్‌సూర్య:** ఆ గ్రామ సచివాలయానికి శివారు గ్రామమైన గ్రామంలో వీధులు పరిస్థితి చూస్తే అధ్వానంగా కనిపిస్తున్నాయి. వర్షం పడితే చాలు ఎక్కడపడితే అక్కడ గోతుల్లో నీరు చేరి ఆ గ్రామస్తులు నడవలేని పరిస్థితిలో కనిపిస్తుంది. ప్రధానంగా గ్రామంలో వీధి కాలువలు సక్రమంగా లేకపోవడం వలన వర్షం వస్తే చాలు మురుగునీరు అంతా రోడ్లపై వర్షపు నీరు లాగా పారుతూ ఉంటుంది. ఆ విధమైన పరిస్థితి మధ్య ఆ గ్రామస్తులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. మండలంలోని ఉపమాక శివారు మన బాల వాణి పాలెం లో ఈ పరిస్థితి నెలకొంది. వీధి కాలువలు సక్రంగా లేకపోవడం వలన వర్షపు నీరు చేరి రహదారి పైన పొర్లి పారడం వలన గుంతలు గుంతలు ఏర్పడి నానా అవస్థలు పడుతున్నారు. కాలువలు సక్రమంగా తీయకపోవడం వలన మురుగు చేరి వర్షం వచ్చే సమయంలో ఎటువంటి పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన చెందుతున్నారు. మా గ్రామం వైపు ఏ ఒక్క అధికారి కన్నెత్తి చూడకపోవడం వలన నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాకాలం ఇదే పరిస్థితి కొనసాగితే గ్రామంలో అనారోగ్య పరిస్థితులు వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు వాపోతున్నారు. మరి అధికారులు పట్టించుకోని ఈ వర్షపు నీరు మురుగునీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు చేపడతారో ..లేక అలాగే వదిలేస్తారు వేచి చూడాల్సిందే.!

## ఇల్లు, దుకాణాలు, భూములకు
# ఒకేసారి నష్ట పరిహారం ఇవ్వాలి..



**అచ్చుతాపురం, జూన్ 29, మేజర్‌న్యూస్:** అనకాపల్లి నుండి అచ్చుతాపురం రోడ్డు నిర్వాసితులకు ఇల్లు ,షాపులతో పాటు భూమికి నగదు రూపంలో నష్టపరిహారం ఇవ్వాలనీ అండ్ బి అధికారులు ఇళ్లకు, దుకాణాలకు అతి తక్కువ రేటు కట్టి లిస్టులు ప్రకటించారు ఇది అత్యంత దుర్మార్గం గత గ్రామసభల్లో టిడిఆర్ బాండ్లు వద్దని నిర్వాసిలంతా ముక్తకంఠంతో వ్యతిరేకించారు. నిర్వాసిత గ్రామాల ప్రజలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం, పునరావసం కల్పించేలాగా భరోసా ఇచ్చి న్యాయం చేయాలని ,టిడిఆర్ బాండ్లు ప్రతిపాదనలను విరమించుకోవాలని , రోడ్డు నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేసే విధంగా బాండ్లు పేరుతో మోసం చేస్తున్నారని గత ప్రభుత్వం గ్రామ రెవెన్యూ లు వారిగా 15000 నుండి 25000 గజానికి ఇస్తామని అందరితో సంతకాలు చేయించుకొని ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులను రోడ్డున పడే విధంగా బాండ్లు ఇస్తామనడం అన్యామని నిర్వాసితులకు బాండ్లు వద్దు ఇళ్లకు భూములకు ఒకేసారి నగదు ఇవ్వాలని లేదంటే నిర్వాసితులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో రోడ్డు నిర్వాసితులు ,రైతు సంఘం నాయకులు కర్రి .అప్పారావు, రామ సదాశివరావు ,ఎస్. కనుమనాయుడు, బుద్ధ. రంగారావు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఇద్దరు ముద్దాయిల అరెస్టు



**నర్సీపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ లో 2023ల సంవత్సరంలో ఆగస్టు నెలలో నమోదైన గంజాయి కేసు Cr.No 129/2023, కేసులో గతములో 138ల గంజాయి, 6 గురు ముద్దాయిలను, ఒక బొలెరో వ్యాన్, ఒక ఎర్టీగా కారు, ఒక లక్ష రూపాయలు క్యాష్ ను సీజ్ చేయడం అయినది. అయితే అదే కేసులో గత రెండు సంవత్సరాలు నుండి పరారీలో ఉన్న ఇద్దరు ముద్దాయిలను నర్సీపట్నం రూరల్ పోలీసులు పట్టుకోవడం జరిగింది. సదరు ముద్దాయిలిద్దరూ, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు లో లంగర్ హౌస్ ప్రాంతానికి చెందిన విశాల్ సింగ్ మరియు విశాల్. సదర ముద్దాయిలను కోర్టు ఆదేశాలతో రిమాండ్ కు తరలించడమైనది.

# అమ్మవారికి రెండు తులాల నర మంగళసూత్రాల బహూకరణ



**అచ్చుతాపురం, జూన్ 29, మేజర్‌న్యూస్:** చోడపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధకు నిదర్శనం అచ్చుతాపురం మండలం చౌడేపల్లి గ్రామంలో దేవీ భక్తి ఓ ప్రత్యేక రూపంలో వెల్లివిరిసింది. నెల్లూరు గ్రామానికి చెందిన తలరీ శ్రీనివాసరావు, సాంబశివరావు, సోము రత్నం, రత్నమ్మ కుటుంబ సభ్యులు తమ గాఢమైన భక్తి విశ్వాసానికి నిదర్శనంగా శ్రీశ్రీశ్రీ చూడమాంబిక అమ్మవారికి రెండు తులాల నర మంగళసూత్రాలను బహూకరించారు. అమ్మవారి పాదసేవలో భాగంగా కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు అమ్మవారికి విశిష్ట అభిషేకాలు, అలంకారాలతో మంగళ సూత్రాలు సమర్పణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వడిసల సన్యాసినాయుడు, గంజి అప్పలరాజు, టిడిపి గ్రామ అధ్యక్షులు కర్రీ వెంకటరమణ, మాజీ ఎంపీపీ వడిసల శ్రీనివాస్, అచ్చుతాపురం మండల కో ఆప్షన్ అధ్యక్షులు గంజి రామకృష్ణ, కాకి శ్రీనివాసరావు, కాకి శంకర్, ప్రగడ రాము తదితరులు హాజరై తలరీ కుటుంబాన్ని అభినందించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సత్కార్యానికి సాక్షులయ్యారు. భక్తి, శ్రద్ధలతో సమర్పించిన ఈ నర మంగళసూత్రాలు అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు మార్గంగా నిలుస్తాయని భక్తులు తెలిపారు.

## సంపద తయారీ కేంద్రాన్ని
# పరిశీలించిన జడ్పీ సీఈవో



**సబ్బవరం, జూన్ 29, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం గొల్లల పాలెం పంచాయితీలో సంపద తయారీ కేంద్రాన్ని జడ్పీ సీఈఓ పి. నారాయణమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెత్తను ఇంటింటికి వెళ్లి కలెక్షన్ చేసి చెత్త నుండి వర్మి కంపోర్ట్ తయారు చేసుకుని దానిని సేంద్రియ ఎరువులుగా వినియోగించుకోవాలన్నారు. దీనిపై పంచాయతీల కార్యదర్శులు డ్రైనేజీ క్లీనింగ్, క్లోరినేషన్ లపై శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి పద్మజ, ఈ ఓ ఆర్ డి చైతన్య, గ్రామ సర్పంచ్ మోపాడ అప్పారావు, వంగలపూడి సంతోష్ బాబు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలల్లో భాష బోధకులను నియమించాలి




**బొబ్బిలి, జూన్ 29, మేజర్ న్యూస్:** ప్రాథమికోన్నత పాఠశాలల్లో తెలుగు, హిందీ భాషను బోధించే ఉపాధ్యాయులను తక్షణమే నియమించాలని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఏ పి టి ఎఫ్ కార్యాలయం లో బొబ్బిలి మండల శాఖ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జోనల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జె సి రాజు మాట్లాడుతూ ప్రాథమికోన్నత పాఠశాలల్లో తెలుగు ,హిందీ బోధించే ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించక పోవటం వల్ల విద్యార్థులు నమోదు కావటం లేదని, ఉన్న విద్యార్థులుకు పై సబ్జెక్ట్స్ బోధన లేకపోవటం తో 10 వ తరగతిలో ఇబ్బంది పడవలసి వస్తుందన్న ఉద్దేశంతో తల్లితండ్రులు 6,7,8,యు పి స్కూల్ లో చదివే పిల్లలను సమీప ఉన్నత పాఠశాలలో చదివించటానికి ఆసక్తి చూపడంతో ప్రాథమికోన్నత పాఠశాలలు కనుమరుగయ్యే ప్రమాదముందన్నారు. మిగులు ఉపాధ్యాయులను యు పి పాఠశాలల్లో నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్ణయాలతో ప్రభుత్వ విద్యారంగం అస్తవ్యస్తంగా ఉందన్నారు. మే నెలలో నిర్వహించాల్సిన ఎన్ రోల్మెంట్ డ్రైవ్ ఇప్పుడు నిర్వహించడంలో అర్థం లేదన్నారు. పిల్లలంతా ప్రైవేట్ పాఠశాలలో ను, వసతిగృహాల్లో ను చేరిన తరువాత స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తే ప్రయోజనం లేదన్నారు. క్లస్టర్ పాఠశాలలో నియమించిన ఉపాధ్యాయులను రోజుకోక పాఠశాలకు పంపటంవల్ల ఇబ్బంది పడుతున్నారన్నారు. క్యాడర్ స్ట్రెంగ్థ్ ను ఫైనలైజ్ చేసి ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సుదీర్ఘ కాలం గా ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ప్రభుత్వం బకాయిపడిన డి ఏ లను, పి అర్ సి బకాయిలను తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. పి అర్ సి కమిషన్ ను తక్షణం ఏర్పాటు చేయాలని, మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు.మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని ఆగస్టు నెలకు మార్చాలను కోరారు. సమావేశంలో ఏ పి టి ఎఫ్ కార్యకర్తలు అర్ఎన్ రాజు, ఏ చిన్నారావు, బి డి దర్శనం, సభ్యులు పాల్గొన్నారు.

## సుడోమోనాస్‌తో విత్తన శుద్ధి



**బొబ్బిలి, జూన్ 29: మేజర్ న్యూస్:** వెలగవలస అలజంగి గ్రామంలో వరి విత్తనాలకు సుడోమనాస్ అనే జీవ రసాయనంతో విత్తన శుద్ధి కార్యక్రమాన్ని వెలగవలస గ్రామం అలజంగి పంచాయతీలో రైతులతో విత్తన శుద్ధి కార్యక్రమం చేయించడం జరిగినది. ఈ విత్తన శుద్ధి కేజీ విత్తనానికి 8 నుండి 10 గ్రాములు చొప్పున పొడి విత్తనానికి కానీ లేదా విత్తనము నానబెట్టి నానబెట్టిన విత్తనానికి గాని పట్టించి నారు వేసుకున్నచో నారుమడి నుంచి 30 నుండి 40 రోజులు వరకు వచ్చేటువంటి తెగుళ్ల ముఖ్యంగా అగ్గి తెగులు పొడ తెగులు వంటివి రాకుండా సమర్థవంతంగా అరికటుతూ నాణ్యమైన వరి నారును తయారు చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. అదేవిధంగా నాట్లు వేసిన తర్వాత కూడా మొదటి దశలో వచ్చేటువంటి తెగుళ్ల నివారణకు చాలా లాభదాయకం కావున ప్రతి రైతు ప్రస్తుతం వేసే నారుమడులు గాని ఏదైనా పంట విత్తనానికి సుడోమోనాస్ అనేటువంటి మందుతో విత్తనశుద్ధి చేసుకున్నచో ఇది ఒక టీకా వలె పని చేస్తూ తెగుల ఉధృతి రాకుండా నివారించడంలో ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో వెలగవలస రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పెంట లతా మరియు వంగపండువేణుగోపాల్ పాల్గొనడం జరిగినది.




## గురుకులాన్ని వీడని వసతి సమస్య



**పూసపాటిరేగ, జూన్ 29, మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న కొప్పెర్ల గురుకుల విద్యాలయానికి వసతి గృహాల సమస్య ఏడవడం లేదు. గతంలో నిర్మించిన శాశ్వత గృహానికి భవంతుల పై కప్పు పెచ్చులు కిందకు పడుతుండడంతో విద్యార్థులు బితుకు బితుకు అంటూ కాలాన్ని వెల్లదీస్తున్నారు. ఈ శిధిలావస్థలో ఉన్న వసతిగృహంలోనే పరిసర ప్రాంతాల్లో ఉన్న విష సర్పాలు వసతి గృహంలోకి చొచ్చుకు రావడంతో విద్యార్థులు పోతున్నారు. పాత వర్షిత గృహం స్థానంలో మైలాన్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు కింద రూ. 1.50కోట్ల వ్యయంతో నూతన వరుసటి గృహాన్ని నిర్మించినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. గత విద్యా సంవత్సరంలోనే భగవంతుడు ప్రారంభం కావలసి ఉంది. అప్పటికి ప్రారంభం కాకపోవడంతో ఈ విద్యా సంవత్సరానికైనా ప్రారంభం అవుతుందని విద్యార్థులు ఆశగా ఎదురు చూశారు. కానీ ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడంతోనే విద్యార్థులు గృహంలో రాత్రులు సమయంలో పడుకునేందుకు నాన్న అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నూతనంగా నిర్మించిన వసతి గృహ సముదాయా లను ప్రారంభించి విద్యార్థులకు విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పెచ్చులు పడుతున్న ఎక్సైజ్ స్టేషన్ అద్దె భవనం



**కొత్తవలస జూన్ 29 మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఉన్న పాత భవనంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో ఆదమరిస్తే అంతే అన్నట్టుగా తయారైంది భవనం.ఈ భవనం పాతది కావడంతో గోడల్లో రంధ్రాలు పడి వర్షం పడితే చాలు కారిపోవడం రాత్రి వేళల్లో క్రిమి కీటకాలు వంటి రావడం వంటివి చోటు చేసుకుంటున్నాయి . ఓవైపు గబ్బిలాల వేలాడుతున్న విద్యుత్ వైర్లు మరోవైపు స్లాబ్ నుండి ఎప్పుడు పెచ్చులు పడతాయో అన్నట్టుగా తయారైంది కార్యాలయం. వర్షం పడితే స్లాబ్ తడి చి తరచూ పెచ్చులు రావడం తో ఏ క్షణాన ఎవరిపై పిచ్చులు పడతాయో అని భయంతో విధులు నిర్వహిస్తున్నారు ఎక్సైజ్ సిబ్బంది. వర్షం పడితే గోడలకు కరెంటు ఎర్త్ రావడం తో భయపడుతున్నారు సిబ్బంది ఇది ఎలా ఉండగా స్టేషన్ ను మారుద్దాం అనుకున్నా ప్రభుత్వం నిబంధనలు ప్రకారం ఇచ్చే అద్దె భావన యజమానికి చాలక దీంతో అద్దె భవనం దొరకక ఇదే భవనంలో విధులు నిర్వహించవలసి వస్తుంది చినుకు పడితే చాలు స్టేషన్ ముందు చిత్తడి చెత్తగా తయారవుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి భవనానికి మరమ్మతులు చేయాలని లేదంటే ప్రభుత్వ భవనాన్ని నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

## ఫిర్యాదులపై విచారణకు జాప్యం మేల .!

- **మొన్న మోడల్ స్కూల్ పైన, నిన్న ప్రైవేటు స్కూళ్లపైన .!**
- **అయితే మాకేంటి అన్నట్లు వ్యవహరిస్తున్న డిఈఓ, డిప్యూటీ డిఇఓలు.!**
- **ఎంఈఓ కు ఓ యూనియన్ సపోర్ట్ ఉందన్న ఆరోపణలు.!**

**మెరకముడిదాం జూన్ 30 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండల విద్యాశాఖా దికారి ఎం. చంద్ర శేఖర్ వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నారని చెప్పడానికి ఆనేక ఉదాహరణలు ఉన్నాయి. ప్రస్తుతం మండల విద్యావ్యవస్థలో పిర్యాదులు వచ్చిన వెంటనే వాటిపై స్పందించి విచారణ జరిపించి ఉంటే సమస్య వెంటనే పరిష్కారం అయ్యేదని, అలా కాకుండా ఎంఈఓ తాత్సారం చేసినందువల్లే సమస్యలు జఠిలం అవుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. ఇటీవలకాలంలో ప్రైవేటు పాఠశాలల రూల్స్ ను డీవియేట్ చేస్తున్నాయని వాటిపై విచారణ జరిపించాలని స్వయానా ప్రైవేటు పాఠశాల యాజమాన్యానికి చెందిన ఒకరు పలుమార్లు పిర్యాదు చేశారు. మోడల్ స్కూల్ సీట్ల భర్తీ లో జరిగిన తప్పొప్పులు పై విచారణ కొరకు ఆధారాలతో కూడిన పిర్యాదులు ఎం ఈ ఓ కు వెళ్లాయి. మరో పక్క అతని గొడుగు కింద పనిచేసిన కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల లోని కొందరు కొన్ని ప్రైవేటు పాఠశాలలు ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయని లిఖిత పూర్వకం గా పిర్యాదు చేసినా ఎం ఈ ఓ కు స్పందన లేదని ఫిర్యాదు దారుడు నేరుగా ఎంఈఓ పై జిల్లా విద్యాశాఖాధికారి వారికి ఫిర్యాదు చేసిన సంఘటనలూ ఉన్నాయి. కొందరు పత్రికలు కు నేరుగా సమాచారం పంపడం తో గర్భాం మోడల్ స్కూల్లో సీట్లు భర్తీ లో జరిగిన అవకతవకల పైన , ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు రూల్స్ ఉల్లంఘనలు పైన " మేజర్ న్యూస్ లో అనేక విమర్శలతో కూడిన కథనాలు వెలువడ్డాయి. సదరు ఎం ఈ ఓ చంద్ర శేఖర్ మాత్రం ఈ విచారణల నుంచి తప్పించు కోడానికి ఒక యూనియన్ పెద్దను ఆశ్రయం కోరినట్లు ఆయనపై ఆరోపణలు వస్తున్నాయి. ఈ తరుణంలో ఆ యూనియన్ ప్రతినిధి ఎం ఈ ఓ ను వెనకేసుకు వచ్చినట్లు సాక్ష్యాధారాలతో ఆ విషయాలు బహిర్గతమయ్యాయి. ఫిర్యాదులపై విచారణ జరిపించి విద్యావ్యవస్థను బాగు చేయవలసిన అధికారులు ఇలా వక్ర భాష్యాలు వెతకడం ముమ్మాటి కి సమస్యను జఠిలం చేయడమే. యునియాన్ ప్రతినిధులు చేతనైతే సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయాలి గానీ, బలా, బలాల నిరూపణకు ఊతమివ్వకుడదని తెలుసుకోవాలి. ఇలాంటి చర్యలు వలన సమస్య మరింత జటిలం అయ్యే అవకాశం ఉంది కానీ సమస్య పరిష్కారం కాదు. నేరం ఫిర్యాదులు చేస్తున్నవారివా! లేదా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారివా! తేలాలంటే ఈ ఆరోపణలపై డిప్యూటీ డిఇఓ, డి ఈ ఓ తక్షణమే విచారణకు అదేశించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఏదైనా సమస్యను పత్రికలు ఎత్తి చూపినత వరకే ,దానిపై విచారణ చేసి పరిష్కరించే భాధ్యత అధికారులుపై ఉంది. ఇప్పుడు డివిజనల్ , జిల్లా స్థాయి అధికారులుకు ఆ చిత్త శుద్ధి కొరవడిందనే చెప్పాలి. ఇటీవల గర్భాం మోడల్ స్కూల్లో జరిగిన ఆరు , ఇంటర్ లో సీట్లు భర్తీలో జరిగిన అవకతవకలపైనా ప్రయివేటు పాఠశాలల రూల్స్ ఉల్లంఘనల పైన " మేజర్ న్యూస్"లో వరుస వార్తా కథనాలు సాక్ష్యాధారాలతో వెలువవడినా, డిప్యూటీ డిఇఓ గానీ, జిల్లా డీఈఓ గాని ప్రిన్స్ పాల్ డి వి యస్ అరుణ పై ఎటువంటి విచారణా చేపట్టలేదు.జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి. శ్రీనివాసరావు మండల సర్వ సభ్య సమావేశంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని శనివారం చేసిన వ్యాఖ్యలు అదికారులు తీరుకు దర్పణం పడుతున్నాయి. డిప్యూటీ డిఇఓ, డి ఈ ఓ ఇప్పటికైనా, పలు పత్రికల్లో వచ్చిన వార్తలు పై నిజా , నిజాలు నిగ్గు తేల్చి దోషులను శిక్షించాలని కోరుతున్నారు.

## కాలుజారి వాగులో పడిన వ్యక్తి మృతి



**తెర్లాం జూన్ 29 (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని జనార్ధన వలస గ్రామానికి చెందిన గుల్లిపల్లి సత్యనారాయణ (31) బహిర్భూమికి వెళ్లి కడుక్కోవడం కోసం వాగు దగ్గరకు వెళ్లి కాలుజారి వాగులో పడి మృతి చెందాడు. స్థానిక పోలీసులు కథనం ప్రకారం గ్రామానికి చెందిన గుల్లిపల్లి సత్యనారాయణ ఆదివారం ఉదయం బహిర్భూమికి వెళ్లి పిరిడి నుంచి గ్రామానికి వచ్చే వాగు దగ్గరకు కడుక్కోవడం కోసం వెళ్లి కాలుజారి లేదా మూర్ఛ వచ్చి ఊపిరాడక మృతిచెంది ఉంటాడని పలువురు స్థానికులు అనుమానిస్తున్నారు. అయితే అతనికి గత కొంతకాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నట్టు స్థానికులు ఒక ప్రకటనలో తెలియజేసినట్టు ఎస్సై సాగర్ బాబు తెలిపారు. మృతి చెందిన వ్యక్తిని పెద్దల సమక్షంలో పంచనామా జరిపించి పోస్ట్ మార్టం నిమిత్తం బాడంగి సిహెచ్ ఆసుపత్రికి తరలించి పీఎం జరిపించినట్లు ఆయన వివరించారు.




## కలెక్టర్‌ని అడ్డుకొన్న మహిళలు

**- రోడ్డు దుస్థితి పై కలెక్టర్‌కు పిర్యాదు చేసిన మహిళలు**

**- ఎన్ని సార్లు పిర్యాదు చేసినా పట్టించుకోని అధికార్లు**



**కొత్తూరు, జూన్ 29, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శ్రీకాకుళం రోడ్ లో నివాసం ఉంటున్న మహిళలు అడ్డుకొన్నారు. మండలంలోని వసప కేజీబివి పాఠశాల అదనపు భవనాలు శంకుస్థాపన కార్యక్రమం ముగించుకొని తిరిగి వెళ్తుండగా శ్రీకాకుళం రోడ్ లో స్థానిక యస్ సి బాలూరు హాస్టల్ దగ్గర కలెక్టర్ పుండ్కర్ ను అడ్డుకొని ఆర్ అండ్ బి రోడ్ దుస్థితిని మహిళలు కలెక్టర్ కు వివరించారు.మురుగు నీరు వెళ్లే కల్వర్ట్ కొంతమంది మూసివేయడం వలన రోడ్డు పై మురుగు నీరు ఉండి పోవడం వలన రోడ్డుకు ఇరువైపుల నివాసం ఉండేవారు కాకుండా పాదచారులు, వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని కలెక్టర్ ఎదుట మహిళలు మొరపెట్టుకొన్నారు.ఆర్ అండ్ బి అంటే పంచాయితీ రాజ్ అధికార్లు ఒకరిమీద ఒకరు నెట్టే ప్రయత్నం తప్ప రోడ్డు మరమ్మత్తులు చేపట్టడం లేదని మహిళలు కలెక్టర్ కు పిర్యాదు చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు జోక్యం కల్పించుకొని నిధులు మంజూరు చేసామని పనులు ప్రారంభిస్థామన్నారు..

## జూదం ఆడుతున్న 12 మంది అరెస్ట్

**- రూ71,040/నగదు స్వాధీనం**



**నరసన్నపేట, జూన్ 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని తామరపల్లి తోటల్లో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ సిబ్బంది, పోలీసులు ఆదివారం ఉమ్మడి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 12 మందిని అరెస్టు చేసి,నిందితుల నుండి రూ.71,040/నగదు, 8 సెల్ ఫోన్లు, ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ముందస్తు సమాచారంతో ఈ దాడులు నిర్వహించినట్లు వారు వెల్లడించారు.

## కాశీబుగ్గలో వ్యక్తి ఆత్మహత్య

**పలాస, జూన్ 29, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి పలాస ఉదయపురం కు చెందిన రాయల తిరుపతి (49) శనివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కాశీబుగ్గ ఎఎస్సై ప్రకాష్ రావు తెలిపారు. కుటుంబ సభ్యులు, కాశీబుగ్గ పోలీసులు కథనం



మేరకు రాయల తిరుపతి వెల్డింగ్ పనులు చేస్తుంటాడు.మద్యం సేవించడం అలవాటు పడి కొద్ది కాలం నుంచి విపరీతంగా కడుపు నొప్పితో బాధపడుతున్నాడు.ఇదిలా ఉండగా శనివారం రాత్రి మద్యం సేవించి వచ్చి నివాస గృహానికి సమీపంలో మండపం పై నిద్ర పోతాను అని చెప్పి వెళ్ళాడు.ఇంటికి ఎంత సేపటికి రాకపోవడంతో మండపం వద్దకు వెళ్ళి చూసేసరికి అప్పటికే మృతి చెందారు.ఈ విషయం కాశీబుగ్గ పోలీసులకు సమాచారం అందించారు.మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కడుపు నొప్పి తాళలేక పురుగుల మందు తాగినట్లు తెలుస్తోంది.మృతుడుకు బార్య శాంతి, కుమారులు అచ్చుతారావు,మనోజ్ ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ ఎఎస్సై ప్రకాష్ రావు తెలిపారు.

## పిఆర్సీ ఎప్పుడు ఇస్తారు?

**ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి ఎస్ శ్రీనివాస్**




**శ్రీకాకుళం, జూన్ 29, మేజర్‌న్యూస్:** పదకొండువ వేతన సవరణ గడువు ముగిసి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా పన్నెండువ వేతన సవరణ ఊసే లేదని అసలు పిఆర్సీ చైర్మన్నే నియమించలేదని ఎన్నికల ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీ ఏమైందని? పిఆర్సీ ఎప్పుడు ఇస్తారో చెప్పాలని ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి ఎస్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శ్రీకాకుళం దాసరి క్రాంతి భవన్ నందు ఎస్టీయు నాయకులు జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పాల్గొని పై విధంగా మాట్లాడారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే తమ లక్ష్యం అంటూ ఒక ప్రక్క ప్రకటనలు చేస్తూ కార్పొరేట్ పాఠశాలలకు తల్లికి వందనం పథకం అమలు చేయడం చూస్తుంటే వారి కుట్రలు కనబడుతూనే ఉన్నాయని ప్రభుత్వ తీరును నిరసించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ మాట్లాడుతూ విద్యార్థులను తరలించకుండా మోడల్ పాఠశాలలు ఏర్పాటు చేయమని ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా వినకుండా విద్యార్థులను సమీప పాఠశాలలకు తరలించి మోడల్ విధానమంటూ ఏకోపాధ్యాయ పాఠశాలలను పెంచి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు తరలి వెళ్లేలా ప్రభుత్వమే పరోక్షంగా కారణమైందని ఇది వారి మోసకారితనానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో కూటిమి సర్కారుకు ప్రజాగ్రహం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సమావేశంలో మన్యం జిల్లా అధ్యక్షులు పాలక పురుషోత్తం,ఆర్థిక కార్యదర్శి పి.రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.తమ్మి నాయుడు, చింతల రామారావు,కూన శ్రీనివాసరావు,బి. సత్యం,ఎస్.రామచంద్ర, హనుమంతు రామకృష్ణ,జి. తిరుమల రావు,డీవీఎన్ పట్నాయక్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా మండల కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

## శబాష్ శంకర్ ....

**- టీడీపీ రాష్ట్రవిస్తృత స్థాయి సమావేశంలో బావితర నేత నారా లోకేష్**



**శ్రీకాకుళం, జూన్ 29, మేజర్‌న్యూస్:** మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు నేతృత్వంలో పార్టీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఇందులో భాగముగా పాల్గొన్న శ్రీకాకుళం నియోజకవర్గ శాసన సభ్యులు గొండు.శంకర్ తారసపడిన వెంటనే బావినేత విద్యాశాఖా మంత్రి నారా. లోకేష్ బాబు గారు గొండు. శంకర్ కి భుజం తడుతూ శ్రీకాకుళం నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, అదే పంథాను కొనసాగించాలంటూ, .ప్రజా సమస్యలకై అడుగులు వేస్తున్న మీకు ప్రత్యేక అభినంద నలంటూ, మీ ప్రజాసేవలు భేష్ అంటూ కొనియాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, బావితర నేత నారా లోకేష్ బాబు, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు.రామ్మోహన్ నాయుడు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, టీడీపీ శాసనసభ్యులు, ఇంచార్జీలు, జోన్ కన్వీనర్స్, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర కమిటీ సభ్యులు, నియోజకవర్గ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి సిద్ధంగా ఉండండి

**- వసపలో కార్యకర్తల సమావేశంలో సిరిపురం పిలుపు**

**- బీజేపీ సభ్యత్వం తీసుకొన్న వసప మహిళలు**



**కొత్తూరు, జూన్ 29, మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు.వచ్చే ఎన్నికలలో బీజేపీ తరపున సర్పంచ్, ఎంపిటిసిలు గా పోటీచేస్తున్నట్లు తెలిపారు. అందుకు పార్టీ శ్రేణులు సమాయాత్తం గా ఉండాలన్నారు. ఆదివారం మండలం లోని వసప లో మన్ కీ బాత్ లో పాల్గొన్న అనంతరం కార్యకర్తలు సమావేశం ఈ విషయాన్ని ప్రకటించారు.రాష్ట్రంలో ఉచిత బియ్యం, జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస యోజన, ఉపాధి హామీ పథకం,వంటి ముఖ్యమైన పథకాలు కేంద్రప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ పథకాలు అమలుకు కేంద్రం ఆర్థిక సహాయం చేస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలు పై ఉందన్నారు. బీజేపీ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు వస్తే తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎటువంటి ప్రజా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే వాటిని పరిష్కరించి ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. నరేంద్ర మోడీ విధానాలకు నచ్చి వసప , ఉప్పరపేట గ్రామాలకు చెందిన 60 కుటుంబాల వారు సిరిపురం సమక్షంలో బీజేపీ లో చేరారు. వారిని పార్టీ కండువా కప్పి పార్టీ లోనికి సిరిపురం సాదరం గా ఆహ్వానించారు. 60 మంది మహిళలు కు పార్టీ సభ్యత్వం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, వి ప్రసాదరావు, సిహెచ్ నరసింహ మూర్తి,సర్పంచ్ వలు రౌతు అఫీసు, బీజేపీ నేత మండా రామ్మూర్తి ,జాన్ కటారీ, కాపల దమయంతి,బూత్ అధ్యక్షులు అప్పలరాజు క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారాహి అమ్మవారి నవరాత్రి యోగ మహోత్సవాలు



**కూర్మన్నపాలెం, గాజువాక, జూన్ 29, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు పరిధిలో గల కణితి ఈ సేవ గ్రౌండ్లో పండితులు ఇరగవరపు వెంకట వాసు స్వామి పర్యవేక్షణలో మరియు వెంకట హరీష్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రులు వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి నవరాత్రి హెూమాలు ఈ కార్యక్రమాలు ఆషాడ మాసంను వేద మాసం అని కూడా అంటారు అలాంటి ఆషాడ మాసంలో వచ్చే వారాహి నవరాత్రులకి ప్రత్యేక విశిష్టత ఉన్నాది. ఈ విద్యా సంప్రదాయాల మనకు నాలుగు రకాలుగా నవరాత్రులు ఉన్నాయి వాటి లో ఆషాడశుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు 9 రాత్రుల ని వారాహి నవరాత్రులు అంటారు ఈ నెల 26 నుండి వచ్చేనెల 5వ తారీఖు వరకు ఈ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని వారు అన్నారు అందులో భాగంగా ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ గాజువాక శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య మరియు వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రగడ వేణు బాబు, ఇల్లపు రాము, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు,బోండా గోవిందరాజులు, సిహెచ్ అంజయ్య, గుంట్ల శ్రీను, ప్రగడ రాము, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సిఐటియు జోన్ మహాసభలు



**భీమునిపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్:** చిట్టివలస జూట్ మిల్ కళ్యాణ్ మండపంలో సిఐటియు జోన్ మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖ సిఐటియు జిల్లా కార్యదర్శి మణి మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలని నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా చేయాలని చూస్తున్నాయని, కార్మికుల కనీస వేతనాలు అమలు చేయడం లేదని, గ్రాడ్యూటీ, ఈఎస్,పిఎఫ్ లాంటి సౌకర్యాలు ఎక్కడ కార్మికులకు కల్పించడం లేదని, ఎన్నో పోరాటాలు చేసి కార్మికులు సాధించుకున్న పని గంటలు హక్కులు పని గంటలు పెంచే విధంగా ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని దీన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, జూలై 9వ తేదీన జరగబోయే అఖిల భారత జాతీయ సమ్మె ని జయప్రదం చేయాలని ఆమె కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సిఐటియు భీమిలి జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ శ్రామిక మహిళలు శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆశ అంగన్వాడి వివో ఏ ఎండిఎం సాక్షరభారత వెలుగు ఆర్పీలు లాంటి స్కీం వర్కర్లు శ్రమ దోపిడీకి గురవుతున్నారని వీళ్ళందరికీ కనీస వేతనాలు అమల చేయాలని, సిఐటియు డిమాండ్ చేస్తుందని, అవుట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల పర్మిట్ చేయాలని, కనీస వేతనాలు 26,000 చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయొద్దని,విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే మూడు సంవత్సరాలు కాలంలో కార్మికులకు ప్రజలకి సిఐటియు అండగా ఉంటుందని అని అన్నారు. ఈ సందర్భంగా భీమిలి సిఐటియు జోన్ నూతన కమిటీ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా ఆర్ఎస్ఎన్ మూర్తి, కార్యదర్శిగా ఎస్.అప్పలనాయుడు, ఎన్నుకోవడం జరిగింది. వాళ్ల నాగరాజు, సీతాదేవి,కంచమ్మ శ్రీను ఉపాధ్యక్షులుగా సహాయ కార్యదర్శులుగా రవ్వ నర్సింగరావు, నేలతి రాము, సన్నాసి పైడమ్మ పార్వతి కోశాధికారిగా పంపాను సూర్యనారాయణ, కే.వెంకటలక్ష్మి కమిటీ నెంబర్లుగా గురప్ప, ఎన్ని బాబు, రాజేష్ ఎన్నుకోవడం జరిగింది. వివిధ రంగాల నుంచి కార్మికులు పాల్గొనడం జరిగింది.

# విశాఖలో సీపీ మార్కు పాలన..





**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ పదవీ బాధ్యతలు చేపట్టి నేటికీ ఏడాది పూర్తి కావస్తుంది. ఈ ఏడాది కాలంలో పోలీసు శాఖలో తన మార్కు పాలన చూపించారు. ఇందులో ప్లస్ లు ఉన్నాయి, మైనస్ లు ఉన్నాయి. ఒక విషయంలో మాత్రం సిపి పనితీరుకి పెద్ద ఎత్తున ప్రశంసలు అయితే వస్తున్నాయి. ఈ ఏడాదిలో విశాఖ వేదికగా నిర్వహించిన అనేక రాష్ట్రస్థాయి,జాతీయస్థాయి,అంతర్జాతీయ స్థాయి సదస్సులు,సమావేశాలకు, ముఖ్యమంత్రి,ప్రధానమంత్రి పర్యటనలు,భారీ బహిరంగ సభలకు పోలీసుల భద్రత ఏర్పాట్లు కట్టి దిట్టంగా చేసి ఆ కార్యక్రమం విజయవంతంలో విశాఖ పోలీసులు కీలకపాత్ర పోషించారు. ఈ విషయంలో సీపీ ని నిజంగా ప్రశంసించాల్సిందే. తను అవే బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తుండేవారు. కింద స్థాయి సిబ్బంది కూడా తనలాగే విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆశిస్తూ ఉండేవారు. కానీ కొందరు అధికారులు స్టేషన్ లో బహిరంగంగానే సెటిల్మెంట్లు చేస్తూ బాగా డబ్బు గడిస్తున్నారనే విమర్శలు ఎక్కువగా వెల్లువెత్తుతున్నాయి. నగరంలో చాలా పోలీస్ స్టేషన్ లకు ఈ చెడ్డపేరు ఉంది. సిపి వచ్చిన కొత్తలో పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి అక్కడ పరిస్థితులను తెలుసుకుంటూ ఉండేవారు. ఎవరైనా విధులలో నిర్లక్ష్యం వహించిన, అధికార దుర్వినియోగానికి పాల్పడిన, అవినీతి అక్రమాలకు పాల్పడిన అటువంటి వారిపై శాఖాహారమైన చర్యలు తీసుకుంటూ ఉండేవారు. వారిని సస్పెండ్ చేసేవారు. పోలీసు శాఖలో ప్రక్షాళన చేయాలనే దిశగా ఆయన అడుగులు వేశారు. ఈ క్రమంలోనే కొందరు పోలీసు అధికారులు సిపికి వ్యతిరేకంగా పనిచేయడం మొదలుపెట్టినట్లు తెలుస్తోంది!! 20 శాతం పోలీసు సిబ్బంది ఆయనకు అనుకూలంగా ఉంటే, 80 శాతం సిబ్బంది మాత్రం ఆయనకు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు స్వయంగా పోలీసు గోడలే చెబుతున్నాయి!! సిపిని ఇక్కడి నుంచి బదిలీ చేయించేందుకు ఇప్పటికి ప్రయత్నాలు చేస్తునే ఉన్నారు. ఇందుకు ఏ చిన్న అవకాశం దొరికిన దానిని సద్వినియోగం చేసుకుంటూ రాజకీయ నేతలు దగ్గరికి వెళ్లి సిపి గురించి లేనిపోనివి చెప్పే అధికారులు లేకపోలేదు. రాజకీయ నాయకులు కూడా సీపీని బదిలీ చేసే విషయంలో ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది. దీనిపై ప్రభుత్వానికి తమ అభిప్రాయాలను కూడా చేయడం జరిగింది. ఇటీవల విశాఖ సిపి బదిలీ అవుతారంటూ జోరుగా ప్రచారం జరిగింది. ఈ విషయమే కొందరు పోలీసులే బహిరంగంగా మాట్లాడుకునేవారు. అదిగో బదిలీ.. ఇదిగో బదిలీ అని మీడియాలో కూడా ప్రచారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ మాత్రం సిపి పనితీరు పట్ల సంతృప్తిగానే ఉంది. ఆయనను ఇక్కడి నుంచి పంపించేందుకు ఆసక్తి కనబరచలేదు. ఆయననే కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇక ప్రభుత్వం కూడా సిపి బదిలీ విషయంలో సరైన నిర్ణయం తీసుకోలేదని కింద స్థాయి పోలీస్ సిబ్బంది మాత్రం గుసగుసలాడు కుంటున్నారు. ఈయన పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వస్తుండేవారు. తన వాట్సాప్ నెంబర్ ఇచ్చి స్థానిక పోలీస్ స్టేషన్లో సమస్యల పరిష్కారం కాకపోతే నేరుగా తనకే ఫిర్యాదు చేయాలని సిపి తెలియజేశారు. దీంతో చాలామంది బాధితులు నేరుగా తమ సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదులు చేయడం మొదలుపెట్టారు. ఇలా చాలామంది ప్రజలకు న్యాయం జరిగినట్లు చెప్పవచ్చు. అలాగే సిపి పోలీసుల సంక్షేమంపై కూడా దృష్టి సారించారు. ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టారు. పలు కేసులలో చొరవ చూపించి ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి అభినందనలు తెలియజేస్తూ వారిని మరింతగా ప్రోత్సహించేవారు.

అయితే ఈయన ఏడాది కాల పాలనలో కొన్ని రిమార్కులు కూడా ఉన్నాయి.. అనుభవం లేని కొందరు పోలీసు అధికారులను తీసుకొచ్చి నగరంలోని కొన్ని కీలక పోలీస్ స్టేషన్లో పోస్టింగ్లు ఇవ్వడం జరగడమే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఇదే ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. అనుభవము లేని అధికారులు వలన ఆయా పోలీస్ స్టేషన్లలో నేరాల సంఖ్య గణనీయంగా పెరుగుతూ ఉంది. పెండింగ్ కేసులు కూడా అంతకంతకు పెరుగుతూ వస్తున్నాయి. ముఖ్యంగా సిఐలపై పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు వెలివెత్తుతున్నాయి.

సీనియర్లకు ప్రధాన్యత ఇవ్వకుండా తనకు నచ్చినవారిని తీసుకొచ్చి కీలక పోస్టింగులు ఇవ్వడం పట్ల విమర్శలు కూడా మూట గట్టుకున్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న కింద స్థాయి సిబ్బందిపై మాత్రం సిపి వేటు వేయడం జరుగుతుంది. అవి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిఐల పై మాత్రం సవతి ప్రేమను ప్రదర్శిస్తున్నారు. ఇప్పటివరకు ఒక్క సీఐపై కూడా ఆయన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ప్రస్తుతం స్పెషల్ బ్రాంచ్ లో ఎన్నడు లేని విధంగా మార్పులు చేశారు. కానీ అందులో కూడా పుష్కలంగా అవినీతి ఆరోపణలు గట్టిగా ఉన్నాయి. గతంలో స్టేషన్ జనరల్ చేసిన వాళ్ళకి మళ్ళీ పోస్టింగ్లు ఇవ్వడం పట్ల పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఇదే స్పెషల్ బ్రాంచ్ లో ఉన్న ఒక సీఐపై పదివేల లంచం తీసుకున్నారని విదేశీయులు పిర్యాదు చేయడం విశేష!! సదరు సిఐ పై సిపి మెతక వైఖరి ప్రదర్శిస్తూ,అతని పట్ల అమితమైన ప్రేమను ప్రదర్శిస్తూ,అతను చేసే అడ్డుగోలు పనులకు పరోక్షంగా సహకరించడం పట్ల సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. పోలీస్ కమిషనర్ రేట్ లోనే కొందరు పోలీసు అధికారులు చక్రం తిప్పుతూ తమ అక్రమాలకు కొనసాగిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఇందులో మళ్లీ కుల రాజకీయం కూడా ఉండటంతో కొన్ని సామాజిక వర్గాలకు చెందిన పోలీస్ అధికారులకు సరైన న్యాయం జరగడం లేదనే విమర్శలు కూడా ఉన్నాయి.

సిపి ఏడాది తన మార్కు పాలనలో ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ కూడా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులపై సరైన చర్యలు తీసుకోకుండా వారిపట్ల మెతకరి ప్రదర్శిస్తూ ఉండడంపై నేడు సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా సీనియర్ అధికారులకు సరైన గుర్తింపు లేకపోవడం,అలాగే వారికి పోస్టింగ్ ఇవ్వకపోవడం తో క్రైం రేట్ పెరగడానికి కారణం అని తెలుస్తోంది!!

ఇప్పటికైనా సమన్వయ పాలన కనసాగితే విశాఖ పోలీసుల్లో మరో గొప్ప అధికారి గా నిలిచి పోతారని కమిషనరేట్ సిబ్బంది చెబుతున్నారు..!

# క్రైం ఏడిసిపి మోహనరావు పదవీ విరమణ..!

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**



విశాఖ కమిషనరేట్ లో క్రైం ఆడిషినల్ డిప్యూటీ కమిషనర్ (ఏడిసిపి) గా విధులు నిర్వహిస్తున్న ఎం.మోహనరావు నేడు పదవీ విరమణ చేశారు. 35 సంవత్సరం పోలీసు డిపార్ట్మెంట్ లో సుదీర్ఘ సేవలు అందించారు ఏడిసిపి మోహనరావు. 1989 లో పోలీసు శాఖ లో ఎస్సైగా చేరి నేడు అడిషనల్ ఎస్పీ స్థాయి వరకు ఎదిగారు. అనేక కీలక శాఖలో విధులు నిర్వహించారు. ఎస్సై,సీఐ,డిఎస్పీ గా పని చేసి గొప్ప గుర్తింపు తెచ్చుకున్నారు. ఈనెల 30 తేదీన అడిషనల్ ఎస్పీ గా పదవీ విరమణ చేశారు. సిటీ క్రైం సిబ్బంది, అధికారులు ఏఎస్పీ మోహనరావు కి అభినందనలు తెలియజేశారు.

## నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక




**విశాఖపట్నం, జూన్ 29, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాల యంలోను, అన్ని జోనల్ కార్యాల యాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.నగరంలో పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక వి భాగం, మొక్కల విభాగం, రెవి న్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యా హ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియ పరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## సింహాచలంలో వైభవంగా వరద పాయసం ఉత్సవం



**విశాఖపట్నం, జూన్ 29, మేజర్ న్యూస్:** విశాఖ జిల్లా సింహాచలం క్షేత్రంలో కొలువైన వైకుంఠ వాసుల మెట్టపై వరద పాయసం ఉత్సవం వైభవంగా జరిగింది. వర్షాలు బాగా కురిసి పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలన్న సంకల్పంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అప్పన్న స్వామి ఆలయానికి ఉత్తర దిశగా ఉన్న కొండ శిఖరంపై కొలువైన వైకుంఠ నారాయణుడికి అర్చకులు విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. అక్కడే పాయసం వండి స్వామికి నివేదించారు. అనంతరం పాయసాన్ని ఆలయం వెనుక వైపు ఉన్న పొర్లుబండ పైనుంచి ఒలకబోశారు. భక్తులు ఈ పాయసాన్ని ప్రసాదంగా స్వీకరించారు. ఏటా సింహగిరిపై సువృష్టి వర్షాలు కురవాలన్న సంకల్పంతో వైకుంఠవాసుడికి అభిషేకాలు, విరాటపర్వం పారాయణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అర్చకులు తెలిపారు.

## పారామౌంట్ లాడ్జిలో వ్యక్తి అనుమానాస్పద మృతి



**ఆరిలోవ, జూన్ 29, మేజర్ న్యూస్:** ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ లాడ్జిలో వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఆరిలోవ సిఐ హెచ్. మల్లేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం కాకినాడకు చెందిన కుక్కల వాక్నాథ్ (34) అనే వ్యక్తి ఎంవిపి కాలనీలో ఉన్న సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో డేటా ఆపరేటర్ గా పని చేసేవాడు. బదిలీల నేపథ్యంలో శనివారం రాత్రి తన ముగ్గురు స్నేహితులతో కలిసి సరదాగా గడిపేందుకు హనుమంతువాక వద్ద ఉన్న పారామౌంట్ లార్జ్ తీసుకున్నారు. అయితే మరుసటి రోజు ఉదయాన్నే తన ఇద్దరు స్నేహితులు వెళ్లిపోగా.. మరో స్నేహితుడితో గుండెలో భారంగా ఉందని చెప్పి నిద్రించాడు. తీరా కాసేపటికి మంచంపై మృతి చెంది ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం కేజిహెచ్ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. సీఐ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీనియర్ జర్నలిస్టు దివాకర్ మృతి



**విశాఖపట్నం, జూన్ 29, మేజర్ న్యూస్ :** సీనియర్ జర్నలిస్టు పైలా దివాకర్ ఆదివారం మృతి చెందారు. గత కొద్ది రోజులుగా అస్వస్థతకు గురైన ఆయన ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూసారు. ఆంధ్రజ్యోతి, ప్రజాశక్తి పత్రికల్లో పని చేసిన ఆయన సొంతంగా ఓ పత్రిక పెట్టుకుని దానికి ఆయనే ఎడిటర్‌గా కొనసాగారు. ఆ తర్వాత కాలంలో విశాఖ 2 ఎమ్మెల్యే సరిపల్లి రంగరాజు వద్ద పీఆర్ఓగా, మరో ప్రైవేట్ కంపెనీకి పీఆర్ఓగా కొంత కాలం పని చేసారు. ప్రస్తుతం ఆయన వైఎస్ఆర్సీపీ పీఆర్వోగా సేవలందిస్తున్నారు. గత కొన్నేళ్లుగా అదే వృత్తిలో కొనసాగుతున్నారు. విశాఖలోని అన్ని మీడియా ప్రతినిధులతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నారు. ఉత్తరాంధ్రకు చెందిన దివాకర్ పలు కార్పోరేట్ సంస్థలకు కూడా పీఆర్వోగా సేవలందించారు. పదేళ్ల క్రితం ఆయన ఏకైక కుమారుడు సత్యం జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. అప్పటి నుంచీ అవే జ్ఞాపకాలతో జీవిస్తున్న ఆయన చివరికి కొడుకు చెంతకే చేరాడని ఆయన బంధువులంతా కన్నీరు మున్నీరవుతున్నారు. తాటిచెట్లపాలెంలోని ఆయన ఇంటి వద్ద దివాకర్ భౌతికకాయాన్ని పలువురు జర్నలిస్టుల ప్రతినిధులు, రాజకీయ నేతలు సందర్శించి అంజలి ఘటించారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపకులు, తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ సుంకర రమణ మూర్తి సంతాపం తెలిపారు. సోమవారం ఉదయం ఆయన అంత్యక్రియలు జరుగనున్నాయని ఆయన బంధువులు తెలిపారు. ఆయనకు భార్య రమ ఉన్నారు.

## చెత్తకుండీలో నెలలు నిండని శిశువు మృతదేహం



**మధురవాడ, జూన్ 29, మేజర్‌న్యూస్:** తల్లి పొత్తిళ్లలో హాయిగా ఉండాల్సిన ఓ నవజాత శిశువు.. చెత్తకుప్పలో విగతజీవిగా పడి ఉన్న హృదయవిదారక ఘటన మరికవలస రాజీవ్ గృహ కల్ప లోని చోటుచేసుకుంది. పేగు బంధానికి భారమైందో లేక ఎవరో చేసిన అన్యాయానికి బలైందో తెలియదు కానీ నెలలు నిండని శిశువు కళ్లు తెరవక ముందే లోకాన్ని వీడింది. నవజాత శిశువు మృతదేహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు చెత్తకుండీలో పడేశారు. ఆదివారం ఉదయం చెత్తకుప్పలోని చెత్తను వేస్తుండగా స్థానికులకు శిశువు మృతదేహం కనిపించింది. శిశువు డెడ్ బాడీని చెత్త మధ్యలో పడేశారు. దీంతో వెంటనే వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడకు చేరుకున్న పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

## గుర్తుతెలియని వృద్ధుని మృహదేహం లభ్యం



**మధురవాడ, జూన్ 29, మేజ ర్ న్యూస్:** మారికవలస అన్న క్యాంటీన్ వద్ద గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం ఆదివారం సాయంత్రం లభ్యమయింది. వృద్ధుని మృతదేహం గమనించిన స్థానికులు పీఎం పాలెం పోలీస్ వారికి సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు గుర్తుతెలియని మృదేహాన్ని కె జి హెచ్ ఆసుపత్రికి తరలించారు.

## జమీయత్ అహ్లెహదీస్ రాష్ట్రస్థాయి సర్వ సభ్యుల సమావేశం



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** వన్ టౌన్ డాక్టర్ దీన్ షాదిఖానలో రాష్ట్రస్థాయి జమీయత్ అహ్లెహదీస్ సర్వ సభ్యుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా 25 మంది ధార్మిక పండితులతో పాటు 500 మంది పైగా సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఇస్లాంలో చెప్పిన విధంగా సన్మార్గంలో నడవడం తోపాటు వాళ్ళ అంశాలపై ప్రసంగించారు. అలాగే జమీయత్ అహ్లెహదీస్ సంస్థ భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ఫజులుర్రహాన్ ఖురేషి ఉమరి మరియు అనేక ధార్మిక పండితులు పాల్గొని బాధ్యతదారులందరికీ శిక్షణ మరియు సంస్కరణ గురించి హితోపదేశాలు చేశారు. ఎల్లప్పుడూ శాంతియుతమైన వాతావరణంలో ఉండి ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఉండాలని సూచించారు, చిన్నపిల్లలకు విద్యతో పాటు నైతిక విలువలు నేర్పించి సంస్కరణలు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవాలని , ఎల్లవేళలా మంచి చేస్తూ ఇతరులకు ఉపయోగపడాలని ఇస్లాం చెప్తుందన్నారు. అలాగే సర్వ మానవాళిని గౌరవిస్తూ మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఇస్లాం బోధిస్తుందని తెలిపారు.

## కూర్మావతారంలో జగన్నాథ స్వామి



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** జగన్నాథ రథయాత్ర మహో త్సవాల్లో భాగంగా టర్నర్ చౌల్ట్రీ లో జగన్నాథ స్వామి వారు కూర్మావ తారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. ఆదివారం సెలవు దినం కావడంతో నగర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా ఉత్సవాల్లో భాగంగా జగన్నాథ స్వామి వారు సోమవారం వరహావతారంలో భక్తులకు దర్శనం ఇస్తారని ఆలయ వర్గాలు తెలిపాయి.

## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో తక్షణమే ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలి




**గుమ్మలక్ష్మీపురం, జూన్ 29 (మేజర్ న్యూస్):** జిల్లాలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో తక్షణమే ఏఎన్ఎం లను నియమించాలని, లేనిపక్షంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఇంటిని ముట్టడిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఎల్. మణి డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలో రెండూ ఐటీడీఏ ల పరిధిలో సుమారుగా 55 వరకు గిరిజన ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయన్నారు.ఐటీడీఏలో సిబ్బంది కొరత కారణంగా పర్యవేక్షణ కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజన శాఖ మంత్రి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేస్తానని మొదటి సంతకం పెట్టినప్పటికీ,ఇంతవరకు దాని ఊసు ఎక్కడ లేదన్నారు.గిరిజన విద్యార్థుల పట్ల ప్రభుత్వం వైఖరి ఎలా ఉందో ఇదే ఒక నిదర్శనమని అన్నారు.గత సంవత్సరం చాలామంది గిరిజన విద్యార్థులు అనారోగ్యంతో మృత్యువాత పడినప్పటికీ ,ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టైనా లేదా అని ప్రశ్నించారు.ఇప్పటికే సీజనల్ వ్యాధులతో విద్యార్థులు అనారోగ్యాలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఏం జరిగినా పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహిస్తుంది అన్నారు. తక్షణమే ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేసి పేద గిరిజన విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని కోరారు.లేనియెడల భవిష్యత్తులో జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు దేవి,చరణ్,వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## 250 నకిలీ గిరిజన కుల ధ్రువీకరణ పత్రాలు రద్దు చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 29 (మేజర్ న్యూస్):** పార్వతిపురం మన్యం జిల్లాలో సుమారు 250 నకిలీ గిరిజన కుల ధ్రువీకరణ పత్రాలను తక్షణమే రద్దు చేయాలని ఆదివాసి హక్కుల సాధన ఐక్య సంఘాల కార్యచరణ సమితి (ఏ జే ఏ సి) డిమాండ్ చేసింది. ఆదివారం పార్వతిపురం మన్యం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు ఏ జేఏసీ నాయకులు మాట్లాడుతూ, పార్వతిపురం మన్యం జిల్లాలో ఉన్నటువంటి 250 నకిలీ గిరిజన కులదృవీకరణ పత్రాలను రద్దు చేయమని ఆదివాసి సంఘాల యేళ్ళ తరబడి ప్రభుత్వానికి పలు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు దర్యాప్తు చేయడం లేదన్నారు. ఒకటి రెండు కేసులు దర్యాప్తు జిల్లా స్థాయి అధికారులు చేపట్టినా ఉదాసీన వైఖరి అవలంబిస్తూ ఆదివాసులకు న్యాయం జరగడం లేదని ఏ జే ఏ సి తీవ్ర ఆవేదన వ్యక్తపరిచిందన్నారు. అమాయకులైన గిరిజన హక్కులు కాపాడుటలో భాగంగా తప్పుడు కుల దృవీకరణ పత్రాలు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానలు మరియు సుప్రీంకోర్టు దావాలపై న్యాయ ఆర్థిక సహాయం ఐటిడిఏ లు ద్వారా ఇప్పించాలని కోరారు. అలాగే 1/70 చట్టం అమలులోఉన్న ప్రాంతంలో గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు వలసలు పెరిగి ప్రభుత్వం మరియు ఆదివాసి భూములు ఆక్రమించుకొని వాణిజ్య సముదాయాలను, ఇల్లు నిర్మించుకొని అనుభవిస్తున్నప్పటికీ పలు ఫిర్యాదులు అధికారులకు ఇచ్చిన అధికారులు ఏమాత్రం స్పందించడం లేదన్నారు. మన జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రతి సోమవారం జరుపుతున్నారు కానీ, మా ఆదివాసులు సుదీరా ప్రాంతాల్లో నుండి సమస్య పరిష్కారం కొరకు వచ్చినప్పుడు ఆదివాసుల సమస్యలు భిన్నమైనవి, కష్టతరమైనవి కేవలం ప్రాజెక్ట్ అధికారి, ఐ డి డి ఏ ద్వారా ప్రత్యేకంగా జరపాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఐటిడిఏ గిరిజన సమస్యలు పరిష్కారంలో భాగంగా ఐటిడిఏ జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించకపోవడం చాలా దారుణమనీ, నూతన ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేస్తూ గిరిజనులకు ప్రత్యేక డిఎస్సీ ఏర్పాటు గురించి తీర్మానం చేయించాలన్నారు. అలాగే ప్రతి ఆశ్రమ పాఠశాలలో గిరిజన వసతి గృహాల్లో వైద్య సిబ్బంది, ఏఎన్ఎం లను నియమించాలని కోరారు. ఈ సమావేశంలో ఏజేఏసీ అధ్యక్షులు కొండగొర్రి ధర్మారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు నిమ్మక జయరాజు, ముఖ్య సలహాదారులు ఆరిక నీలకంఠం, ప్రధాన కార్యదర్శి జయన్న ,వైస్ చైర్మన్ రొబ్బా లోవరాజు, తాడంగి రామారావు, కొలక గౌరమ్మ, పల్ల సురేష్, వెంకటేశ్వరరావు, మల్లయ్య, బిడ్డిక రామారావు, ఎం.తిరునాథ, వి.తిరపతి, ఎం శివుడు,మగ్గయ్య,కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల అమ్మకాల్లో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు



**పాచిపెంట, జూన్ 29, మేజర్ న్యూస్:** ఎరువుల డీలర్లు ఎరువుల అమ్మకాలలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోబడ తాయని మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతి రావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం శ్రీకృష్ణ ఎరువుల దుకాణమును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏవో కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెట్టవద్దని, రైతులు వద్దు అనుకున్న ఎరువులను బలవంతంగా అంటగట్ట రాదని అన్నారు. స్థానిక కృష్ణ ఎరువుల డిపో లో ఎరువుల పంపిణీ పరిశీలించగా పి కోన వలస గ్రామానికి చెందిన రైతు కొట్టాడా సత్యనారాయణ మాట్లాడుతూ ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని, దుకాణదారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఎరువులతో పాటు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని తెలిపారు. రైతుకు ఇచ్చే ఎరువుల ఉపయోగాలను కూడా రైతులకు తెలియజేయాలని రైతు ఏ పంటకు ఏ ఎరువు తీసుకు వెళుతున్నాడో కనుక్కొని సరియైన ఎరువులు మాత్రమే రైతులకు అందజేయాలని సూచించారు. రికార్డులు పక్కాగా నిర్వహించాలని లేనియెడల చట్టపరమైన చర్యలకు బాధ్యత వహించాల్సి వస్తుందని ఏవో తిరుపతిరావు తెలిపారు.




## గిరిజన ఇంజినీరింగ్, యూనివర్సిటీ పనులు పూర్తి చేయాలి

### ఏపి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శ్లి సురేంద్ర డిమాండ్



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 29 (మేజర్ న్యూస్):** జిల్లాలో కురుపాం కేంద్రంగా మంజూరైన గిరిజన ఇంజనీరింగ్ కళాశాల పనులు తక్షణమే పూర్తి చేయాలని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామంలో గిరిజన సంఘం జిల్లా శిక్షణా తరగతులు ఆదివారంతో ముగిసిన సందర్భంగా ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కిల్లో సురేంద్ర మాట్లాడుతూ, మెంటాడలో నిర్మిస్తున్న గిరిజన యూనివర్సిటీ నిర్మాణం ఏళ్లు గడుస్తున్న నేటికీ పూర్తి చేయకపోవడం గిరిజనులకు మోసం చేయడమేనని అన్నారు. దీనిని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణి బాధ్యతలు తీసుకున్న తర్వాత చేసిన మొదటి సంతకం ఏఎన్ఎంలను నియమించడమే అని ప్రకటించి నేటికీ సంవత్సరం గడిచిన దాని ప్రస్తావనే పూర్తిగా విస్మరించారని ఇది చాలా అన్యాయమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన ఆదివాసీల ప్రధాన మైన సమస్యలు పరిష్కరించాడంలో తీవ్ర వైఫల్యం చెందిందని తెలిపారు. చంద్ర బాబు అరకు ఎన్నికల సభలో జివో నంబర్ 3 చట్టబద్ధత ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ పై ఇచ్చిన హామీలు నేటికి అమలు చెయ్యలేదని అన్నారు. సీతంపేట, కురుపాం, పార్వతీపురం, సాలూరు కేంద్రాలలో ప్రారంభించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల పనులను పూర్తి చేయాలని, గిరిజన సంక్షేమ హాస్టల్లో ఆరోగ్య కార్యకర్తలు నియమించి ఏజెన్సీలో గిరిజన విద్యార్థుల ఆరోగ్యాలు కాపాడాలని, భాష విద్య వాలంటీర్లు, సిఆర్టీలు నియమించాలని, మూత బడి ఉన్న వందలాది పాఠశాలలను తక్షణమే పున ప్రారంభించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాలు, విద్యావాలంటీర్ర్లు నియమించి ఆదివాసీల విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలు షెడ్యూల్ ఏరియాలో కలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఏం.లక్ష్మణరావు, జిల్లా సహాయ కార్యదర్శి కె.రామస్వామి, జిల్లా కమిటి సభ్యులు యం.సీతారాం, ఏం.శ్రీను, పీ. తిరుపతిరావు, కే. రామారావు, సుహాసిని మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి



**సీతానగరం జూన్ 29 మేజర్ న్యూస్:** పై అధికారుల ఆదేశాల మేరకు హెల్మెట్ వాడకం. రహదారి భద్రతపై వాహనదారులకు సీతానగరం మండల కేంద్రంలో హనుమాన్ జంక్షన్ వద్ద వాన దారులకు అవగాహన కార్యక్రమం ఎస్సై ఎం రాజేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి. హెల్మెట్ ధరించడం వలన మీ ప్రాణం పోకున్నా 98% కాపాడుతుందని .మన శరీరంలో ఏ భాగం పోయినా అతుకుతుంది కానీ తలకు దెబ్బలు తగిలి ప్రాణాలు పోయే పరిస్థితి రాదని కావున ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా ఉండాలని ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు అలాగే అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే కావాల్సిన ఆన్సర్ చేయొద్దని ఇతరులు ఎవరికి కూడా ఓటీపీని షేర్ చేయొద్దని సైబర్ నేరములు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా యువత మత్తు పదార్థాలు బారిన పడుతున్నారని వారిని మత్తుపదార్థాలు బారిన పడకుండా ఉండాలి అంటే నిరంతరం వారిపై పర్యవేక్షణ తల్లిదండ్రులు కలిగి ఉండాలని అది మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని కూడా వారికి అవగాహన కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాహనదారులతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ ధనుంజయ నాయుడు జన్మదిన వేడుకలు



**కురుపాం, జూన్ 29, మేజర్ న్యూస్ :** కురుపాం నియోజకవర్గం జిఎం వలస మండలం పెద్ద మేరంగి జంక్షన్లో ఎన్నో ఏళ్లుగా పేరు ప్రతిష్టలు పొందిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలకే కాకుండా ఎక్కడ ఎక్కడ నుంచో వచ్చిన రోగులకు తమ వైద్యశాలలో వైద్య సేవలు అందిస్తూ రోగులు రాలేనపక్షంలో ఇంటికి వెళ్లి వైద్యం అందించే ఆర్ఎంపీ డాక్టర్ పెంట ధనంజయ నాయుడు జన్మదిన వేడుకలు తమ అభిమానులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పేరు ప్రతిష్టలు పొందిన సాయిరాం ల్యాబ్ సిబ్బంది పలువురు గ్రామ అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

## హెల్మెట్ వాడకంపై వాహన చోదకులకు అవగాహన



**గరుగుబిల్లి, జూన్ 29, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించు కోవడంతో పాటు రహదారి నిబంధనలు పాటిం చాలని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు అన్నారు. మండల పరిధిలోని గరుగు బిల్లి గ్రామ సమీపంలో ఆదివారం పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు రహదారి నిబంధనలపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ ఐ రమేష్ నాయుడు మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోదకులు విధిగా లైసెన్సు కలిగి ఉండడంతో పాటు హెల్మెట్ ను ధరించాలన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని ఈసందర్భంగా ఎస్ ఐ రమేష్ నాయుడు హెచ్చరించారు. సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుత ప్రపంచంలో సైబర్ నేరగాలు ప్రజలను మోసం చేయడానికి ఫేక్ లోన్ యాప్ ల ద్వారా సామాజిక మాధ్య మాలలో లింకులను పంపి ఇన్వె స్టిమెంట్ చేయాలని నమ్మిస్తున్నారని ఈమేరకు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉంటూ మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని ఈసంద ర్భంగా ఎస్ ఐ కోరారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు బ్యాంకు ఏ అధికారులు ఫోన్లో వ్యక్తిగత సమాచారం అడగరని ఎవరైనా గాని బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని వ్యక్తిగత వివరాలు, ఓటిపి తెలపమని అడిగితే అటు వంటి సమాచారం చెప్పవద్దని తెలియజేశారు.


జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

### పార్వతీపురంలో

# చెరువులను రక్షించాలి...!



- **కూటమి పాలకులు మాట నిలుపుకోవాలి**
- **కోట్లాది రూపాయల విలువైన చెరువులు మాయం**
- **అడుగంటుతున్న భూగర్భ జలాలు**
- **నెల్లిచెరువును పరిశీలించిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధులు**

**పార్వతీపురం, జూన్ 29, మేజర్ న్యూస్ :**పార్వతీపురంలో చెరువులను పరిరక్షించాలని ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి ప్రతినిధులు కోరారు. ఆదివారం ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు, జిల్లా అధ్యక్షులు వారణాసి శ్రీహరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల దాలినాయుడు తదితరులు పార్వతీపురంలో కబ్జాకు గురైన నెల్లి చెరువును పరిశీలించారు. చెరువులో పక్కా భవనాలను చూసి విస్తు పోయారు. ఈ సందర్భంగా మరిశ ర్ల కృష్ణ మూర్తి నాయుడు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఉన్న నెల్లిచెరువు కబ్జాకు గురికావడం బాధాకరమన్నారు. కళ్ళ ముందే పక్క భవనాలు నిర్మితమవుతున్న అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వేల కోట్లాది రూపాయలు విలువైన చెరువును కబ్జాదారులు దర్జాగా కబ్జా చేస్తున్నారన్నారు. ఇదే తీరు కొనసాగితే కొన్ని రోజులకు నెల్లిచెరువు కనుమరుగవుతుందన్నారు. ఇప్పటికే పార్వతీపురంలో దేవుడు బంధం, బిళ్ళబంద, లక్ష్మనాయుడు చెరువు, గోపసాగరం, కోదువాని బంధ, లంకెల చెరువు, తమ్మి నాయుడు చెరువు, పాత్రుడు గారి కోనేరు, బోటు వాని చెరువు ఇలా చెరువులన్నీ దాదాపు కబ్జాల కు గురవుతున్నాయన్నారు. చెరువుల పరిరక్షణకు మాటిచ్చిన కూటమి నాయకులు తమ మాట నిలుపుకోవాలన్నారు. చెరువులు కబ్జా జరగటం వలన ఇప్పటికే పార్వతీపురంలో భూగర్భ జలాలు అడుగంటయన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు పాలకులు పార్వతీపురంలో కబ్జాకు గురైన చెరువులను రక్షించాలన్నారు. లేని పక్షంలో తాము న్యాయపరమైన పోరాటం చేస్తామన్నారు. చెరువులు కబ్జాకు గురైన సమయంలో పనిచేసే అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షించడం ప్రతినిధులు పాల్గొన్నారు.

## సష్టికరణ సంఘం నూతన అధ్యక్షుడిగా శ్రీరామమూర్తి ఎన్నిక



**బొబ్బిలి, జూన్ 29: మేజర్ న్యూస్:** సిష్టకరణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక బొబ్బిలి ప్రాంత సృష్టికర్త సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం బొబ్బిలి శ్రీ వంతరాం శ్రీరామ్ మూర్తి ఇంటి వద్ద సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. సంఘ గౌరవ అధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది పెద్ద పెంకి శివ ప్రసాద్ రావు ను సంఘ అధ్యక్షులుగా వంతరాం శ్రీరామ్ మూర్తి ప్రధాన కార్యదర్శిగా నిడగంటి ప్రసాదరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి శ్రీనివాస్ పట్నాయక్, ఉపాధ్యక్షులుగా పట్నాయక్ ని వేణు గోపాలరావు కుప్పిలి నాగరాజేశ్వరరావు, అదనపు కార్యదర్శిగా పట్నాయకుని రత్నాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘ ప్రతినిధులు తెలియజేశారు.

## మందులు, వైద్య పరీక్షలు సిద్ధంగా ఉంచాలి



**సీతానగరం, జూన్ 29 మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర సమయాల్లో ప్రథమ చికిత్సకు అవసరమయ్యే మందులు, వైద్య పరీక్షలు సిద్ధంగా ఉంచాలని ఎన్సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. ఈ మేరకు సీతానగరం పిహెచ్సీని శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా సాయంత్రం రాత్రివేళలో ఎటువంటి ఆరోగ్య సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారు వారికి అందజేస్తున్న చికిత్సా వివరాలు ఓపి రికార్డులో పరిశీలించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఉన్నందున అవసరమైన నిర్ధారణ పరీక్షలు పరీక్షలు,మందులు తో పాటుగా కుక్కకాటు,పాముకాటు ఇంజక్షన్ల లభ్యత పై పరిశీలించారు. ప్రధాన రహదారికి సమీపాన పిహెచ్సీ ఉన్నందున ఆర్టిఏ కేసులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రథమ చికిత్స కిట్టు ను ఆస్పత్రిలో సిద్ధంగా ఉంచాలన్నారు పీహెచ్సీలో ఇన్వెర్టర్ బ్యాటరీ పనితీరును గమనించారు. ఆసుపత్రిలో సిబ్బంది అన్నివేళలా అందుబాటులో ఉంటూ వైద్యం దృష్ట్యా రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎల్ కోటలో సుపథ ఆదివార పాఠశాల



**లక్కవరపుకోట, జూన్ 29 మేజర్ న్యూస్** మండల కేంద్ర ము లోని సూపథ ఆశ్రమం లో ఆశ్రమ నిర్వాహకులు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో ఆదివారం పాఠశాల నిర్వహించారు ఈ సందర్బంగా శ్రీ లక్ష్మీ నారాయణ పూజ మరియు హెూమం. నిర్వహించడం జరిగింది అనంతరం విద్యార్థులకు తెలుగు బాషా జ్ఞానం పెంచే పలు విషయాలను బోదించడం తో పాటు పద్య పఠము శ్లోకాలు ఏ విదంగా వల్లే వేయాలో అనే విషయాన్ని శ్రీ హరి శర్మ వివరించారు ధర్మం అంటే ఏమిటో ధర్మం ప్రకారం ఏ విదంగా నడుచుకోవాలి తద్వారా కలిగే ఫలితాలు విద్యార్థులకు వివరించారు.

## మాజీ సైనికులకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలి



**బొబ్బిలి జూన్ 29: మేజర్ న్యూస్:** బొబ్బిలి మాజీ సైనిక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మరడ రామినాయుడు ఆధ్వర్యంలో అధ్యక్షులు రేవళ్ళ కిరణకుమార్ పర్యవేక్షణలో ఆదివారం పాత కోటలో గల సంఘం కార్యాలయంలో మాజీ సైనికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేశారు.మాజీ సైనికులకు ఇంతవరకు ఇళ్ల స్థలాలు కానీ , ఉపాధి అవకాశాలు కానీ ప్రభుత్వం నుండి అందడం లేదని తెలిపారు. జిల్లా సైనిక అధికారి ద్వారా మన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి ప్రణాళిక సిద్ధం చేద్దామని సూచించారు. దేశం కోసం జీవితాలను త్యాగం చేసిన సైని కుటుంబాలకు సహకారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రెడ్డి రామకృష్ణ , కార్యవాక కార్యదర్శి ఎస్ ఆర్ మోహన్ రావు, ట్రెజరర్ శర్మ , బొబ్బిలి మాజీ సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు వల్ల విత్తనాలు చల్లి ఇబ్బంది పడుతున్న రైతులు



**లక్కవరపుకోట, జూన్ 29 మేజర్ న్యూస్ :**మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షం వల్ల రైతన్నలు ఇబ్బంది పడుతున్నారు ఈ సమయానికి విత్తనాలు చల్లి అవి మొలకలు వచ్చి నారు తయారు చేసుకునే సమయం ఈ వర్షం కారణంగా విత్తనాలు చల్లేందుకు వీలు లేకపోగా కొందరు రైతులు విత్తనాలు ముందుగా పొలాల్లో చల్లి అవి వర్షం కారణంగా మొలకలు రాకుండా తేలిపోయి వర్షంలో కొట్టుకుపోయిన సంఘటనలు కారణంగా అనేక మంది రైతులు నష్టపోయారు ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు వేగంగా రావడం వల్ల వర్షాలు యొక్క ప్రభావం ఎంత శాతం లో ఉంటుందో ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని అయోమయ పరిస్థితిలో రైతన్నలు విత్తనాలు ఎప్పుడు వెయ్యాలో తెలియని అయోమయ స్థితిలో ఉండగా కొందరు ధైర్యం చేసి విత్తనాలు వేసి నష్టపోయారు ఈ వర్షాలు ఇలాగే కొనసాగితే రైతన్నలు ఈ ఏడాది నారు కోసం చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఎదురవుతుందని వ్యవసాయశాఖ అధికారులు అంటున్నారు ప్రకృతి సహకరిస్తేనే రైతన్నలకు పంటలు బాగా పండి మేలు కలుగుతుంది తద్వారా ఆహార ఉత్పత్తుల ధరలు నియంత్రణలో ఉండి ప్రజలకు చవకధరల్లో బియ్యం పప్పు దినుసులు ఇతర సామాగ్రి లభిస్తాయి ఇలా ప్రకృతి విపత్తులు అకాల వర్షాలు సంభవిస్తే రైతన్నల చేతిలోంచి పంటల పండించే అవకాశం దాటిపోయి బ్లాక్ మార్కెట్ దందా పెరిగిపోయి ఆహార ధాన్యాలపై అధిక ధరల పడి ప్రజలు ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ పరామర్శ



**నెల్లిమర్ల, జూన్ 29, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో మృతిని కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆదివారం పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మద్దిల గణేష్ మృతిచెందారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శలో వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, వైస్ ఎంపీపీ, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పతివాడ సత్యనారాయణ, నాయకులు మద్దిల వాసు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పువ్వుల రామారావు మృతి



**బొబ్బిలి, జూన్ 29, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిలిస్ట్ పువ్వుల రామారావు మృతి చెందారు.పోలీసులు అందించిన సమాచారం మేరకు ఆదివారం పాత బొబ్బిలి పెట్రోల్ బంక్ ఎదురుగా,హెవీ లారీ ఢీకొట్టడంతో,యువకుడు పువ్వుల రామారావు అక్కడిక్కడే మృతి చెందారు. హీరో హెూండా గ్లామర్ నెంబర్ ఏపి 30 పి 8257 అని తెలిపారు. ఇప్పటికే ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేస్తున్నారు. మృతి ని అడ్రస్ తెలియాల్సి ఉంది.

## మన్‌కీ బాత్‌ను వీక్షించిన బీజేపీ నాయకులు



**అచ్యుతాపురం, జూన్ 29, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం లో ఆదివారం 123వ మన్‌కీ బాత్ కార్యక్రమాలను బీజేపీ నాయకులు వీక్షించారు. అచ్యుతాపురం పార్టీ కార్యాలయంలో ఎల్ఈడీ టీవీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి రాజాన సన్యాసినాయుడు మాట్లాడుతూ ప్రధాని మోదీ చేపట్టిన మన్‌కీ బాత్ కార్యక్రమం 123వ ఎపిసోడ్ కావటం గర్వంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కూండ్రపు నాయుడు బాబు, ఓరుపల జయశంకర్, మామిడి సురేష్ కుమార్, మెరుగు కాసుబాబు, బందారు నాయుడు, పీలా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామం చేసుకోవడానికి మినిజిమ్ ప్రారంభం



**అచ్యుతాపురం, జూన్ 29, మేజర్‌న్యూస్:** మండలంలో హరిపాలెం గ్రామంలో హరి గిరి పై వెలసియున్న శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గ అమ్మవారు ఆలయ ప్రాంగణంలో లక్ష్మీనారాయణ ఎంఆర్ఎఫ్ శ్రీను సహకారంతో రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో హరిపాలెం గ్రామంలోని అందరికీ ఆహ్లాదకరమైన వాతావరణంలో వ్యాయ్యామం చేసుకోనుటకు మినీ జిమ్ ఏర్పాటు చేసినందుకు గ్రామం తరుపున రటరీ క్లబ్ కు పి డి జి కిషోర్కిప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారిశెట్టి సూర్యనారాయణ ఎంపీటీసీ లక్ష్మి జ్యోతిర్మయి ప్రసాద్. లాయరు సరగడం అప్పలనాయుడు కాండ్రేగుల అప్పారావు,రాము మారిశెట్టి రాము, వెంకట అప్పారావు,శరగడం శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ఉల్లాసంగా సాగిన "చదవడం మాకిష్టం" కార్యక్రమం



**నర్సీపట్నం, జూన్ 29, మేజర్‌న్యూస్:** స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారిణి పి దమయంతి ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులతో నిర్వహించిన "చదవడం మాకిష్టం" కార్యక్రమం ఉల్లాసభరితంగా సాగింది. ప్రపంచ వింతలు, మిత్రభేదం, మిత్రలాభం, తదితర విషయాలను చిన్నారులకు వివరించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి ప్రభాకర్ మాట్లాడుతూ నేడు జాతీయ కెమెరా దినోత్సవం సందర్భంగా కెమెరా పనితీరు, గొప్పదనాన్ని ఆయన విద్యార్థులకు వివరించారు. జీవితంలో సందర్భం ఏదైనా శాశ్వతంగా గుర్తుండిపోయేవి కెమెరా తీసిన ఛాయాచిత్రాలే అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ బి ఎస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాలకు కార్యకర్తలు హాజరు కావాలి

### మాజీ ఎమ్మెల్యే యూవీ రమణమూర్తి రాజు



**అచ్యుతాపురం, జూన్ 29, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం 30/6/2025 సోమవారం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ సమన్వయకర్త యు.వి రమణమూర్తి రాజు (కన్నబాబు) ఆధ్వర్యంలో అచ్యుతాపురం జంక్షన్ పూడిమడక రోడ్ అమూల్ డైరీ కి ఎదురుగా ఉన్న లేపాక్షి ఫంక్షన్ హాల్ నందు మధ్యాహ్నం 03 గం నిర్వహించబడును. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకులు శ్రీమతి శోభా హైమావతి హాజరవుతున్నారు. కావున ఈ సమావేశానికి ఎలమంచిలి నియోజకవర్గ జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు,అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండలు పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు ఈ సమావేశానికి పెద్ద సంఖ్య లో తప్పనిసరిగా హాజరు కావలసిందిగా మాజీ శాసనసభ్యులు మరియు ఎలమంచిలి నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ యూ వి రమణ మూర్తి రాజు కోరారు.

## తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఎన్నిక



**అచ్యుతాపురం, జూన్ 29, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజక వర్గంలో అచ్యుతాపురం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అచ్యుతాపురం నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పీలా తులసీరామ్, ప్రధాన కార్యదర్శిగా కాండ్రేగుల అప్పారావు, ఉపాధ్యక్షులుగా దేశం శెట్టి వెంకటరమణ, కార్యనిర్వాహక కార్యదర్శులుగా పుర్రె శ్రీనివాసరావు, అడిగర్ల ప్రసాద్, ధర్మ రెడ్డి రామకృష్ణ, కార్యదర్శులుగా మల్ల చిన్నబాబు, బండి సూరిబాబు, సింగంపల్లి అప్పారావు కోశాధికారిగా మచ్చు గంగరాజును నియమించారు. క్లస్టర్ 8 కన్వీనర్ గా మామిడి శివ అప్పారావు, క్లస్టర్ 9 కన్వీనర్ గా రాజాన అప్పలనాయుడు, క్లస్టర్ 10 కన్వీనర్ గా యాంద్రా అప్పలనాయుడు, కో కన్వీనర్ గా కొవిరి బంగారయ్య నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, కర్రీ ఆదిబాబు, లాలం రాము, గుడివాడ జయకుమార్, పతివాడ చిన్నయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహా టీవీ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న

### - ఎలమంచిలి నియోజవర్గం. ఎమ్మెల్యే.సుందరపు.



**అచ్యుతాపురం, జూన్ 29, మేజర్‌న్యూస్:** హైదరాబాద్ లోని మహా టీవీ కార్యాలయంపై దాడిని ప్రజాస్వామ్యం పై దాడేనని దానిని తీవ్రంగా ఖండిస్తున్నా - ఎలమంచిలి ఎమ్మెల్యే..మీడియాలో ప్రసారమయ్యే, వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే ఇలాంటి దాడులకు పాల్పడతారా. మీడియా కార్యాలయలపై దాడులకు పాల్పడటం సమంజసం కాదు.మహా టీవీ న్యూస్ ఛానెల్ పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు అందరూ ఖండించాలి. ఈ దాడికి కారకులైనవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.- ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు

## సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ

### - జాలంపల్లి కూటమి నాయకులు



**వి మాడుగుల, జూన్ 29, మేజర్‌న్యూస్:** మండలం లో జాలం పల్లి రైతు భరోసా కేంద్రం వద్ద ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వరి విత్తనాలు కూటమి నాయకులు రైతులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జాలంపల్లి మాజీ సర్పంచ్ మండల యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు టిడిపి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పల్లా చిన్నా మాజీ జన్మభూమి కమిటీ మెంబర్ యువ నాయకులు నమ్మి బాలరాజు బూత్ కమిటీ కన్వీనర్ రామి వరహాలు కోన చంటి గోన గాని చిన్నబ్బాయి నమ్మి వెంకటరమణ శీరావరహాలు కోన రాజు గుమ్మడి రాజు పల్లా రేవతి అగ్రికల్ అసిస్టెంట్ గుణమ్మ రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గుంతలు పడిన రోడ్డును శుభ్రం చేయించిన వార్డ్ మెంబర్ జగతా శ్రీనివాస్

**పాయకరావుపేట, జూన్ 29, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట 11 వ వార్డులో రోడ్డుకు గుంతలపడి వర్షానికి ఆ ప్రాంత వాసులు నడవడానికి ఇబ్బంది పడటంతో ఆ ఏరియా వార్డు మెంబర్ జగతా శ్రీనివాస్ తక్షణమే స్పందించి తన సొంత ఖర్చులతో జెసిబి పెట్టి



గుంతలను పూడ్చి రోడ్డును శుభ్రం చేయించారు. దీంతో ఆ వార్డ్ లో ఉన్నవారు జగతా శ్రీనివాసును ప్రత్యేకంగా అభినందించారు.

## మన్‌కీ బాత్ కార్యక్రమంలో సిరిపురం



**కొత్తూరు, జూన్ 29, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం వసప గ్రామంలో ఆదివారం బీజేపీ నేత మండా రామ్మూర్తి స్వగృహంలో ప్రతినెలా చివరి ఆదివారం లో నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు పాల్గొని తిలకించారు.ప్రధానమంత్రి తన మనసులో ఉన్న భావాలను ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా సమర్ధవంతంగా ప్రజలకు తెలియ జేసే మన్ కీ బాత్ వీక్షించడం సంతృప్తి నిచ్చిందని అన్నారు.మండల బీజేపీ నాయకులు, వసప గ్రామస్తులు , ముఖ్యంగా మహిళలు ఈ కార్యక్రమం వీక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేత మండా రామ్మూర్తి, సర్పంచ్ వలు రౌతు ఆఫీసురావు, మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, జిల్లా పార్టీ కార్యదర్శి వి ప్రసాదరావు, నరసింహామూర్తి , జాన్ కటారీ, కే దమయంతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ గణాంకాల దినోత్సవము



**శ్రీకాకుళం, జూన్ 29, మేజర్‌న్యూస్:** దేశంలో ప్రణాళిక రచన ఫలితాల అంచనా అభివృద్ధి సూచికలు తయారీలో గణాంకాలు ఎంతో దోహదపడతాయని ముఖ్య ప్రణాళికాదికారి వి.యస్. యస్. లక్ష్మి ప్రసన్న పేర్కొన్నారు. శ్రీకాకుళం సిపిఓ కార్యాలయంలో ప్రశాంత చంద్ర మహల్ నోబిస్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణాంకాల దినోత్సవము వేడుక సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఆ మహనీయుని సేవలను స్మరించుకున్నారు. దేశములో జాతీయ గణాంకాల దినోత్సవము గా జూన్ 29 ను 2007 సంవత్సరము నుండి జరుపుకుంటున్నట్లు ఆమె తెలియజేశారు. గణాంక పితామహునిగా కొనియాడబడే మహల్ నోబిస్ నమూనా సర్వేల రూపకల్పనను మొట్ట మొదటిగా దేశములో ప్రవేశ పెట్టారు.మొట్ట మొదటి ప్రణాళికా సంఘం సభ్యునిగా ఉంటూ విలువైన సూచనలను చేసి యున్నారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ కు చైర్మన్ గా వ్యవహరించారు.దేశములో మొట్ట మొదటి సారిగా వ్యవసాయ పంట విస్తీర్ణం మరియు వాటి ఉత్పత్తి గణాంకాలను శాస్త్రీయ పద్ధతిలో లెక్కించుటకు రూపకల్పన చేసి యున్నారు. భారత వ్యవసాయ గణాంకాల పరిశోధన సంస్థతో పంటల సర్వేలలో భాగముగా పంటల దిగుబడి ని అంచనా వేయుటకు శాస్త్రీయ పద్ధతిని రూపొందించారు.వీరిని పద్మ విభూషణ్ (1968) తో భారత ప్రభుత్వం గౌరవించడం జరిగినది. 2018, జూన్ 29, 125వ జయంతి సందర్భంగా భారత ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు వారి పేరున స్మారక నాణెం ను విడుదల చేసారు.ఈ సంత్సరం 75 వసంతాల నేషనల్ శాంపిల్ సర్వేగా జరుపుకోనుటకు ప్రభుత్వం నిర్ణయించిందని సిపిఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో శ్రీ బి.సుధాకర రావు, ప్రెసిడెంట్, అపెస్సా , గణాంక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

### ఓల్డేజ్ వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు శంకర్ రెడ్డి




**పలాస, జూన్ 29, మేజర్‌న్యూస్:** జర్నలిజాన్నే వృత్తిగా నమ్ముకుని 60 ఏళ్ల వయోధిక పాత్రికేయులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల పదివేల రూపాయలు పింఛన్ మంజూరు చేయాలని రాష్ట్ర ఓల్డ్ ఏజ్ వర్కింగ్ జర్నలిస్టుల సొసైటీ అధ్యక్షులు కర్రి శంకర్ రెడ్డి కోరారు.ఆదివారం పలాసలో జరిగిన సర్వ సభ్య సమావేశం లో ఆయన మాట్లాడుతూ దేశంలో గల పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా వయోభారంతో వృత్తి నుండి విరమించుకున్న,లేక పనిచేస్తున్న వయోధిక పాత్రికేయులకు పింఛన్ మంజూరు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు.అలాగే జర్నలిస్టుల కుటుంబాలకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని,ఏ విధమైన షరతులు లేకుండా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని అన్నారు.58 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి వెటరన్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు జిల్లా అక్రిడేషన్ కమిటీలు ఒక సభ్యునికి నియమాకం,తదితర చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం తీర్మానించింది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో తాము పేర్కొన్న లబ్ధి పొందుతున్న డిమాండ్లు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని ఉదహరించారు. సమావేశంలో సొసైటీ కార్యదర్శి పి వి ఎస్ ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులు దేవ విశ్వేశ్వరరావు(నాని) సారవకోట విశ్వేశ్వరరావు,కోశాధికారి బాగాది వాసు, కొండ అప్పారావు,సంపతి రావు విశ్వనాథం, ధనేశ్వర మహరణ,డి నాగరాజు,నందేటి చందర రావు,ఆశి.కిషోర్ కుమార్ రెడ్డి,డి నాగరాజు,శివ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.అతి త్వరలో ఓల్డేజ్ వర్కింగ్ జర్నలిస్టు సొసైటీ తరపున దినపత్రికను ప్రారంభించేందుకు సన్నద్ధమవుతున్నామని,ఈ సొసైటీ ఏ యూనియన్ కు సంబంధించిన సభ్యులైన అభ్యర్థులుగా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని అన్ని యూనియన్లకు తమ సొసైటీ సమానంగానే పరిగణిస్తుందని అన్నారు.అన్ని యూనియన్ల సహకారం తమకు అవసరమని రాష్ట్ర కమిటీ అధ్యక్షులు శంకర్ రెడ్డి వివరణ ఇచ్చారు.

## బాలియాత్ర 2025 సన్నాహక సమావేశం...



**జలుమూరు, జూన్ 29, మేజర్‌న్యూస్:** బాలియాత్ర 2025 సన్నాహక సమావేశం శ్రీముఖలింగంలో మధుకేశ్వర స్వామి వారి సన్నిధిలోబాలియాత్ర కమిటీ సమావేశం నిర్వహించారు ఈసంవత్సరం బాలియాత్ర యాత్ర కు సన్నిద్ధం కావాలని గత ఏడాది కంటే ఇంకా ఘనంగా నిర్వహించాలని కమిటీ సభ్యులు డా.జివితేశ్వరరావు అన్నారు ఈసంవత్సరం బాలీయాత్ర నవంబర్ నెల 9వ తేదీ ఆదివారం నిర్వహించుటకు అలయ అర్చకులు కమిటీ సభ్యులు నిశ్చయించారు ఈకార్యక్రమానికి సంబంధించిన జిల్లా కలెక్టర్ వారికి వినతి పత్రం అందజేస్తామని.రాష్ట్ర నలుమూలల నుండి ప్రచారం జరగాలని. బాలీయాత్ర చారిత్రక లిగినదని దీన్ని పునావృతం చెయాలని కమిటీ సభ్యులు అన్నారు ఈకార్యక్రమం పార్టీలు కు అతీతంగా ఉండాలని అందరూ ఆహ్వానితులే అని కమిటీ సభ్యులు దోర అన్నారు బాలీ యాత్ర రాష్ట్ర పండుగ గుర్తింపు తేవాలని ఈసమావేశంలో పలు అంశాలు చర్చించిడం జరిగింది ఈకార్యక్రమంలో హరిప్రసాద్. బి.వి రమణ కే.శ్రీనివాసరావు జగదీష్ పి.శ్రీను అలయ అర్చకులు గ్రామ పెద్దలు, ఈవో ప్రభాకర్ రావు, పురోహితులు సంఘం అధ్యక్షులు చలం, సర్పంచి తమన్న గారు సతీష్, ఎంపీటీసీ ప్రసాద్, బాలీ యాత్ర కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ నిధులతో సిసి రోడ్ నిర్మాణం...



**నరసన్నపేట, జూన్ 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని లచ్చుమన్నపేట వీధి సిసి రహదారి పనులను ప్రారంభించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నరసన్నపేట పట్టణంలోని అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యిస్తు న్నామని దీనిలో భాగంగా గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 3 లక్షల రూపాయలు ఈ రహదారి నిర్మాణం పనులతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోయిన సతీష్, తాలా భక్తుల గోవిందరావు వీధివాసులు పాల్గొన్నారు.

# సేవలే సంతృప్తినిస్తాయి..



**పలాస, జూన్ 29, మేజర్‌న్యూస్:** ఉద్యోగులు తమ పదవీ కాలం లో ప్రజలకు అందించిన సేవలే సంతృప్తి నిస్తాయని,పలాస ఆర్టీసీ డిపో మేనేజర్ రోణంకి సీతారామ నాయుడు ఆర్టీసీ సంస్థ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని శ్రీకాకుళం,టెక్కలి డిపో మేనేజర్లు హనుమంతు అమరసింహుడు శర్మ,ఎన్ శ్రీనివాసరావు అన్నారు. పలాస ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న డిపో మేనేజర్ రోణంకి సీతారామ నాయుడు ఆదివారం పదవి విరమణ చేపట్టారు.పలాస డిపో ఆర్టీసీ యూనియన్లు ఆధ్వర్యంలో సీతారామ నాయుడు,దమయంతి దంపతులకు ఘనంగా సన్మానించారు.ముందుగా కాశీబుగ్గ బస్టాండ్ నుంచి పలాస ఆర్టీసీ డిపో వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు.అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ,తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం డిపోలో సీతారామ నాయుడు పని చేసే సమయంలో ఆర్టీసీ సంస్థ లాభాలు బాటలో నడిపించేందుకు కృషి చేయడంతో అప్పటి ఆర్టీసీ ఎండీ సాంబశివరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారని గుర్తు చేశారు.ఆర్టీసీ యూనియన్లు,అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండా విధులు నిర్వహించే వ్యక్తి రోణంకి సీతారామ నాయుడు అని కొనియాడారు.అనంతరం డిపో మేనేజర్ సీతారామ నాయుడు మాట్లాడుతూ తాను 38 ఏళ్ళు ఆర్టీసీ సంస్థలో పని చేశానని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుమారు ఆరు ప్రాంతాల్లో అక్కడ ఉద్యోగులు,ఆర్టీసీ యూనియన్లు సహాయ సహకారాలతో డిపోలు అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.ఇటువంటి ఆర్టీసీ సంస్థలో పని చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.తాను పదవి విరమణ చేపట్టిన అనంతరం ఉద్యోగులు,యూనియన్లకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.కార్యక్రమంలో డిపో మేనేజర్ కుమారుడు రోణంకి దవలేష్,భార్గవి,అల్లుడు మెట్ట శ్రావణ్,స్వర్ణ,శ్రీకాకుళం డిపో డిప్యూటీ ఇంజనీర్ రవి కుమార్,ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎ డి కుమార్,అప్పలరాజు,ఎన్ ఎం ఎ అధ్యక్ష కార్యదర్శులు ఎ వి రావు,హెచ్ వి మూర్తి,డిప్యూటీ మేనేజర్ పినకాన సంతోష్ కుమార్,రామ్మోహన్ రావు,ఎస్ డి ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ పదవి రావడం అదృష్టంగా భావిస్తున్నా

### : జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య



**చింతపల్లి, జూన్ 29, మేజర్‌న్యూస్:** వైకాపా గ్రీవెన్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని, ఆ పదవిలోతనను నియమిం చిన పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగ న్మోహన్ రెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చింతపల్లి జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నా రు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డి అతి సామా న్య కార్యకర్త అయిన తనకు జెడ్పీ టీసీ గా అవకాశం కల్పించడమే గాక, తనపై నమ్మకం ఉంచి, రాష్ట్ర స్థాయి పార్టీ పదవి ఇచ్చినందుకు ధన్య వాదాలు తెలియ జేస్తున్నా నన్నారు. తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి అందరినీ కలుపుకొని, సమర్థ వంతంగా పనిచేస్తానన్నారు. కష్టపడి పనిచేసే నాలాంటి కార్యకర్తలను గుర్తించి, ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన పార్టీ అధినేత వైఎస్ జగ న్మోహన్ రెడ్డికి, అలాగే నా అభిమాన నాయకుడు, అల్లూరి జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజుకి హృదయపూర్వక ధన్య వాదాలు తెలియ జేస్తున్నా నని,అదే క్రమంలో తన ఉన్నతి ని కోరుకునే ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థుడిని డీ కొట్టిన ద్విచక్ర వాహనం

### విరిగిన ఎడమ చేయి, కాలు

### ప్రథమ చికిత్స అనంతరం విశాఖ కే జి హెచ్‌కు తరలింపు



**చింతపల్లి, జూన్ 29, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల సమీపంలో నడచి వెళుతున్న గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థుడిని ద్విచక్ర వాహనం డీ కొట్టిన సంఘటన లోకళాశాల విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్సు కు సమాచారం ఇవ్వడంతో హుటా హుటీన సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. సంఘటన లో గాయపడిన విద్యార్థికి ఎడమ కాలు, ఎడమ చేయి విరగడంతో స్థానిక వైద్యులు, సిబ్బంది, ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన శనివారం రాత్రి గ్రామ సరిహద్దుల్లో గల ఏ పి ఆర్ జూనియర్ కళాశాల సమీపంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు, శనివారం రాత్రి స్థానిక ఏ పి ఆర్ జూనియర్ కళాశాల కు చెందిన విద్యార్థి దుంపా యేసు రత్నం నడచి వెళుతున్న సమయంలో చింతపల్లి నుంచి చిన్నగెడ్డ వైపు వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనం తో డీ కొట్టాడు. ఈ సంఘటనలో కాలేజ్ విద్యార్థి (జి మాదుగుల సమీపం లోని కొత్తూరు గ్రామానికి చెందిన) యేసు రత్నం కు ఎడమ చేయి, ఎడమ కాలు ఫ్రాక్చర్ కావడం తో, ప్రథమ చికిత్స అనంతరం ఉన్నత వైద్యానికై విశాఖ కే జి హెచ్ కు తరలించారు. ఈ మేరకు గాయపడిన వ్యక్తి చింతపల్లి ఏ పి ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నట్లు తెలిసింది.

### పంచాయితీ తీర్మానంతో

## చాపరాయి ఐటిడీఏకు విలీనం

- స్థానికులకు పదిమందికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చిన ఐటిడిఏ అధికారులు
- తీరా 5 మందికే ఉద్యోగ అవకాశాలు
- ఏకో టూరిజంవారికి కొల్లాపుట్టు పంపించాలి
- పోతంగి సర్పంచ్ డిమాండ్




**దుంబ్రిగుడ, జూన్ 29, మేజర్‌న్యూస్:** ప్రపంచంలో పేరుగాంచిన ప్రముఖ పర్యటక కేంద్రంచాపరాయి జలవిహారిని పంచాయితీ తీర్మానంతో ఐటీడీఏకు విలీనం చేయడం జరిగిందని పోతంగి పంచాయితీ సర్పంచ్ వెంకట్రావు అన్నారు. ఆదివారం చాపరాయి జలవిహారిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర్మానం ప్రకారం పోతంగి పంచాయతీ సంబంధించిన పదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఐ జి డి ఏ అధికారులు హామీ ఇచ్చారని చెప్పారు. మొదట ఐదు మందికి ఉద్యోగం కల్పించి మిగతా ఐదు మందికి దఫళ వారీగా కల్పిస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారని చెప్పారు. స్థానిక పంచాయతీ నిరుద్యోగ యువతకు కాదని మరో ఏడు మంది కొల్లా పుట్ ఏకో టూరిజం వారికి చాపరాయి జలవిహారిలో ఉద్యోగాలు కల్పించడం సరికాదన్నారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లేక రోడ్డున పడ్డారని చెప్పారు. గత 2009 నుంచి 2022 –23 వరకు టెండర్ ద్వారా పంచాయితీకి ఆదాయం వచ్చేదన్నారు. దాంతో చాపరాయి జలవిహారిలో పంచాయితీ నుంచి సుమారు 15 మంది యువతకు ఉపాధి అవకాశం ఉండేదని చెప్పారు. ప్రస్తుతం ఐటీడీఏ లో విలీనం చేయడం వల్ల స్థానిక నిరుద్యోగ యువత అవకాశాలు లేక రోడ్డున పడ్డారని చెప్పారు. అప్పటి ఐటీడీఏ పీవో చాపరాయి అభివృద్ధి కొరకు పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులతో తీర్మానం చేయించి ఇక్కడి గిరిజనులకు ఉపాధి కల్పిస్తామని చెప్పి కేవలం 5 మందికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించడం సరికాదన్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండాఏకో టూరిజం వారికి చాపరాయి జలవిహారిలో ఉద్యోగాలు కల్పించడం బాధాకరమన్నారు. స్థానికులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఐటిడిఏ అధికారులు మభ్యపెట్టి మోసం చేసిందని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏకో టూరిజం వారికి పంపించి స్థానికులకు మాత్రమే ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్నారు. పార్కింగ్ ద్వారా వచ్చే సొమ్ము, లేదా టికెట్ ద్వారా వచ్చే ఆదాయంలో 25% పంచాయితీకి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని సర్పంచ్ చెప్పారు. సమస్యను పరిష్కరించకపోతే చాపరాయి జలవిహారిని తాళాలు వేసి పంచాయతీ ద్వారా టెండర్ జరిగేలా పంచాయితీ తీర్మానం చేస్తామని సర్పంచ్ హెచ్చరించారు.

## నేడు విద్యుత్తు సరఫరాలో తాత్కాలిక అంతరాయం

**బాడంగి, జూన్ 29, మేజర్ న్యూస్:** మండల పరిధిలో పినపెంకి సబ్‌స్టేషన్ లో ఆనవరం ఫీడర్‌లో గ్రామాలు ఆనవరం,బొత్సవానివలస,అల్లు పాల్తేరు, హెచ్.పాల్తేరు, పాల్తేరు గ్రామాలు కు ఆర్ డి ఎస్ ఎస్ పనులు ట్రాన్స్‌ఫార్మర్లు, మరమ్మత్తులు ఇన్‌లైన్ పోల్స్ పనులు చేయడం జరుగుతోంది కావున నేడు (సోమవారం) ఉదయం 9 గంటలు నుండి సాయంత్రం 4 గంటలు వరకు విద్యుత్ నిలిచివేయడం జరుగుతుందని ఓ సందర్భంలో బొబ్బిలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆవాలా అనంతరావు ఆదివారం విలేకరులకు తెలిపారు కావున ప్రజలంతా సహకరించ వలసిందిగా కోరుతున్నాము అని ఆయన అన్నారు.

## ఘనంగా యాదవ విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 29, మేజర్‌న్యూస్:** జిల్లా యాదవ సంక్షేమ సంఘం(రి) ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు భరణికాన సాయినాథరావు(బాబురావు) యాదవ్ అధ్యక్షతన అనకాపల్లి పట్టణంలో ప్రముఖ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన జిల్లా కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాలోని 200 మంది యాదవ టెన్త్, ఇంటర్ మెరిట్ విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ప్రతి ఒక్క విద్యార్థికి ఒక వెయ్యి రూపాయలు నగదు, కాలేజీ బ్యాగ్, సంఘం మెమెంటో ఇచ్చి, శాలువాతో సత్కరించారు. వీరిలో ఇంటర్ లో 992 మార్కులుతో మొదటి స్థానంలో ఉన్న కురందాసు శ్రీజకు రూ.5000 నగదు, 985 మార్కులతో రెండువ స్థానంలో ఉన్న చందక రోస్నకు రూ.2500 టెన్త్ లో 594 మార్కులతో మొదటి స్థానంలో ఉన్న బాలబోయిన బాలాజీకి రూ.5000, 592 మార్కులతో ద్వితీయస్థానంలో ఉన్న పల్లా అనుష్కకు రూ.2500 నగదు బహుమతులను ప్రత్యేకంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఉమ్మడి విశాఖ జిల్లా డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు, విశాఖ జిల్లా యాదవ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు భరణికాన రామారావు, అనకాపల్లి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జి మలసాల భరత్ కుమార్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూలి రంగనాయుకులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 21 ఏళ్ల యువతికి కంటి చికిత్స చేసిన వైద్యులు అప్పారావు



**బొబ్బిలి, జూన్ 29: మేజర్ న్యూస్:** ఒడిశా రాష్ట్రానికి చెందిన నరేంద్ర సంగి అనే 21 ఏళ్ళ యువతికి జువైనల్ గ్లకోమాతో బాధపడుతుండడంతో ఆమెకు అరుదైన చికిత్స చేసి ఉన్న చూపును పూర్తిగా పోకుండా స్థానిక డాక్టర్ కేవీ అప్పారావు చికిత్స చేసి కాపాడగలిగారు. గ్లకోమా సోకి కంటి చూపుకు దూరమవుతున్న సంగి అనే యువతి విశాఖ తదితర ప్రాంతాలలో అనేక కంటి ఆసుపత్రులకు తిరిగినప్పటికీ ఎక్కడా ఆమెకు సరైన చికిత్స లభించలేదు. బొబ్బిలి కంటి ఆసుపత్రిలో ఈ తరహా వ్యాధులకు మంచి చికిత్స లభిస్తోందని తెలుసుకొని వారం రోజుల క్రితం ఇక్కడ ఆసుపత్రి లో చేరింది. ఆమెకు మూడురోజుల క్రితం డాక్టర్ కేవీ అప్పారావు శస్త్రచికిత్స చేసి ఆమె చూపును సుమారు 75 శాతం వరకు కాపాడగలిగారు. శనివారం సాయంత్రం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ అప్పారావు నాకు కంటిచూపును కాపాడగలిగారన్నారు. నేను పూర్తిగా అంధురాలిగా ఉండిపోవాల్సిందేనని అందరూ అన్నారు. అలాంటి భయంకరమైన పరిస్థితి నుంచి డాక్టర్ నన్ను గట్టెక్కించం నిజంగా నా అదృష్టం. చంటి పిల్లలతో నా భవిష్యత్ జీవితం ఎలా గడుస్తుందా? అని రాత్రింబవళ్లు చింతించిన నాకు ఎంతో ఉపశమనం లభించింది. అని ఆ దంపతులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్లకోమాకు చికిత్స లేదన్న అపోహను శాస్త్రీయంగా నిరూపిస్తున్న ప్రముఖ కంటి వైద్యనిపుణులు డాక్టర్ కేవీ అప్పారావు మే అన్నారు. దేశంలో ప్రముఖ కంటివైద్యులంతా ఆశ్చర్యపోయి మెచ్చుకుంటున్నారు. 1961 లో మొదటిసారిగా గ్లకోమాను గుర్తించారు. 1970 నుంచి మరింత విస్తరించింది. అత్యంత క్లిష్టతరమైన సర్జరీగా ఆప్తాలజీ నిపుణులంతా అంగీకరిస్తున్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో వారసత్వ వ్యాధిగా ఇది సంక్రమిస్తుంది. మేనరికపు వివాహాలు కూడా ప్రధానకారణం. నిర్లక్ష్యం చేయడంతో ఈ వ్యాధి ముదురుతుంది. గ్లకోమా సోకిన వారికి ఇక కంటి చూపు ఉండదన్న అపవాదును తాను తొలగించగలిగానని డాక్టర్ అప్పారావు అన్నారు. దీనిని పక్కాగా నిరూపించడంతో 2016లో అమెరికన్ అకాడమీ ఆఫ్ అపాలజీ మ్యాగ్జిన్లో కథనాలు ప్రచురితమయ్యాయి.అధిక రక్తపోటు, మధుమేహం, గుండెజబ్బు లతో బాధపడేవారికి ఎక్కువగా గ్లకోమా ప్రభావంగా కంటి చూపు పోయే ప్రమాదం ఉంది. ముందుగా గుర్తించగలిగితే కచ్చితంగా శస్త్రచికిత్స ద్వారా నివారణ చేయవచ్చు. గ్లకోమా సోకిన వారికి ఎదురుగా మాత్రమే విజన్ ఉంటుంది. కళ్లకు రెండు వైపులా (పక్కన) కనిపించకుండా పోతుంది. ఐదేళ్ల లోపు వయస్సు వారికి వచ్చే గ్లకోమా కంజెంటల్ అని, 40 ఏళ్ల లోపు వారికి వచ్చేదానిని జువైనల్ కోమా అంటారన్నారు. తన 35 ఏళ్ల సర్వీసులో సుమారు ఏడు వేల ఆపరేషన్లను అతి తక్కువ ఖర్చుతో విజయవంతంగా నిర్వహించామని, జాతీయ స్థాయిలో జరిగే పలు సెమినార్లు, కాన్ఫరెన్సులో తన అనుభవాలను వివరిసు ఇప్పుడు వస్తున్న స్పందన చూసి చాలా ఆనందంగా ఉందని డాక్టర్ కేవీ అప్పారావు వ్యాఖ్యానించారు.

# పిఆర్సి కమిటీ వెంటనే వెయ్యాలి..




**నరసన్నపేట, జూన్ 29, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తికా వస్తున్నప్పటికి ఇంతవరకు ఉద్యోగులకి ఎటువంటి ఆర్థికపరమైన లాభం చేకూర్చలేదని రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు లండ బాబురావు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడడం జరిగింది ఉద్యోగులకి 2023 నుండి బకాయి పడ్డ %ణా%లను వెంటనే చెల్లించాలని పిఆర్సి కమిటీని నియమించి ఐర్ (మధ్యంతర భృతి) చెల్లించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు ఈ మధ్యన జరిగిన బదిలీలలో రిలీవర్లు లేక చాలామంది పాత స్థానాల్లోనే ఉండిపోయారని వెంటనే వారిని రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు అలాగే మార్చి 30నాటి రోల్ ఆధారంగా పాఠశాలలకు పోస్టులు కేటాయించారని మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేసి పోస్టులు కేటాయించారని ఇప్పుడు జూన్ 30 రోలు తీసుకొని రేషన్లైజేషన్ చేస్తామనడం సరైన పద్ధతి కాదని సూచించారు ప్రభుత్వం మంచి ఉద్దేశంతో పెట్టిన మోడల్ ప్రైమరీ స్కూల్ బలోపేతం కావాలంటే కనీసం రెండు మూడు సంవత్సరాల వాటికి అవకాశం కల్పించాలని రోల్ తో సంబంధం లేకుండా పోస్టులు కేటాయించాలని సూచించారు అలాగే జూన్ జూలైలో చాలామంది ఉపాధ్యాయులు పదవి విరమణ చెందుతున్నారు వీరి స్థానంలో నెలవారీ ప్రమోషన్లతో భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు పాఠశాలలకు రావలసిన స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంట్ ని 50 శాతాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులందరూ కృషిచేయాలని మన బడులను మనమే రక్షించుకోవాలని సమావేశంలో నిర్ణయించడమైనది. అలాగే మండల విద్యాశాఖ అధికారులు వారి యొక్క అనాలోచితి నిర్ణయాలు వల్ల చాలా మండలాల్లో ప్రాథమికోన్నత పాఠశాలలను మూసివేశారని ముఖ్యంగా మందస మండలంలో మొత్తం పది యుపి స్కూలు మూసివేసి బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్యను దూరం చేశారని అందుకుగాను మందస ఎంఈఓ పై చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ జిల్లా కమిటీ నిర్ణయించినది మందస ఎంఈఓ ని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు మందస మండలంలో మూసివేసిన ప్రాథమికోన్నత పాఠశాలలను వెంటనే తెరిపించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వారిని కోరడమైనది ఈ కార్యక్రమములో గౌరవాధ్యక్షులు కే వైకుంఠరావు సహాధ్యక్షులు కేదాలయ్య బి ధనలక్ష్మి కోశాధికారి బి రవికుమార్ జిల్లా కార్యదర్శులు హెచ్ అన్నాజీ జి నారాయణరావు టివి టి భాస్కరరావు ఎం వెంకటరమణ కే రమేష్ జి శ్రీరామచంద్రమూర్తి బాలక శంకర్రావు బోడ శ్రీను రాష్ట్ర కౌన్సిలర్లు డి ప్రకాష్ జి కోదండరావ్ ఆడిట్ కమిటీ సభ్యులు పి ఉమా భాస్కర్ జయరాం డి గణపతి గణపతి వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమె నేత్రాలు సజీవం



**శ్రీకాకుళం , జూన్ 29, మేజర్‌న్యూస్:** పి. ఏన్ కాలనీ కి చెందిన ఆర్.లక్ష్మి 86 సంవత్సరాలు మృతి చెందారు. వారి నేత్రాలను దానం చేయాలని నిర్ణయించుకున్నారు ( కుమారుడు: ఆర్. భాస్కర్ రావు,ఆర్. సత్యవతి, ఆర్. శ్రీధర్) కుటుంబ సభ్యులు రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు తెలియజేసారు.రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు పర్యవేక్షణలో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి .సుజాత ద్వారా ఆమె కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు,సెక్రటరీ మల్లేశ్వరరావు , ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్ మరియు ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన,చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని అన్నారు.నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 78426 99321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.

# దేవాలయం అభివృద్ధికి బెల్లాన విరాళం



**కొత్తూరు, జూన్ 29, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మహాసింగి నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి కి విశాఖపట్నం కు చెందిన బెల్లాన శ్రీనివాసరావు, భారతి దంపతులు పదిలక్షల రూపాయలు భారీ విరాళం ఇచ్చారు. ఈ విరాళం ఆలయ కమిటీ సభ్యులకు ఆదివారం విశాఖలో అందజేశారు. ఎంతో ప్రతిష్ట కలిగిన నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధికి తగిన సహాయ సహకారాలు అంద జేయాలని బెల్లాన శ్రీనివాసరావు దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు కోరగా ఆయన సభ్యులు విజ్ఞప్తి కి స్పందించి పది లక్షలు రూపాయలు అంద జేశారు. ఈ విరాళం తో దేవాలయం చుట్టూ రక్షణ కోసం స్టీల్ గ్రిల్స్ వేయనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. శ్రీనివాసరావు కు కలసిన వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతినిధి గోగుల ప్రసాద నాయుడు, విశ్రాంతి ఉపాధ్యాయులు శెట్టి భానోజీరావు , ఆలయ ప్రధాన అర్చకులు బాలకృష్ణ , వంజరాపు శంకరరావు,టంకాల కృష్ణారావు ఉన్నారు.

# మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు అభినందనలు



**పలాస, జూన్ 29, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కు పలువురు వైసీపీ నాయకులు అభినందనలు తెలిపారు.వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆశీస్సులతో పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడుగా నర్తు.వెంకటరమణ నియమించబడిన సందర్భంగా ఆదివారం మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఇంటి వద్ద నర్తు వెంకటరమణ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శిష్టు.గోపీ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి.దుర్యోధనరావు,మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి.సంతోష్ కుమార్, పట్టణ పార్టీ కార్యదర్శి రంది.రాజారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పురుషోత్తపురంకు చెందిన నాయకులు కింతల.జనార్ధన,మల్ల.నాని, ముద్దాపు.శ్రీరాములు, ముద్దాపు.నరసింహ, యాళ్ల.సంతోష్, వంకల.రాజు, నెయ్యల.శివ, బద్రి.శ్రీకాంత్, తలగాన. గంగాధర్, సనపల.కిరణ్, కొత్తపల్లి.వాసు, ఉర్జాన వెంకట్,రాపాక.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్సాంగ సమావేశాలతోనే జ్ఞాన సముపార్జనత



**కోటబొమ్మాళి, జూన్ 29, మేజర్‌న్యూస్:** ప్రతి మనిషికి సత్సాంగ సమావేశాల ద్వారా జ్ఞాన సముపార్జన చేకూరుతుందని కాకినాడ శ్రీ గీతాశ్రమంకు చెందిన దివ్యానంద సరస్వతి స్వామి అన్నారు.ఆదివారం మండలం, ఊడికలపాడు గ్రామంలో గల శ్రీరామమందిరం ఆవరణలో సనపల కరుణ్‌కూమార్ ఆద్వర్యంలో జరిగిన సత్సాంగ సమావేశంలో భక్తులనుద్దేశించి మాట్లాడారు. సనాతన దర్మం ఆచరణతోనే జీవుడు, దేవుడు, ప్రకృతి నాశ రహితమై జీవుని అంతిక లక్ష్యంతో దేవునిలో లీనమై సద్గతి పోందున్నాయని అన్నారు. అలాగే ఉదయం 8 గంటలనుంచి 9గంటలవరకు కోటబొమ్మాళి ఆర్యసమాజం వారిచే గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించారు. సత్సంగ సమావేశానికి హజరైన భక్తులకు చిట్టి మురళి-సంధ్యారాణి దంపతులు, గురివెల్లి అప్పమ్మలు అన్నసమారాధన ఏర్పాటు చేసారు. పలువురు స్వామిజీలతో పాటు గ్రామ పెద్దలు మెండ తిరుపతి రావు, హనుమంతు వెంకటరావుతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# వరహావతారంలో శ్రీజగన్నాథ స్వామి దర్శనం



**సారవకోట, జూన్ 29, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం అవలంగి గ్రామంలో ని జగన్నాథ స్వామి రథయాత్ర లో భాగంగా మూడవరోజు గుడించ గృహములో ఉన్న జగన్నాథ స్వామిని, వరహావతారంలో ఆలయ పండాలుతయారు చేశారు. ఆదివారం సాయంకాలం ఏబీసీ గ్రామాలకు చెందిన మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించి పూజలు నిర్వహించారు.

# పలాస, టెక్కలిలో

# డివిజన్ స్థాయి రెవెన్యూ సమావేశాలు

**శ్రీకాకుళం, మే 29, మేజర్‌న్యూస్:** జిల్లాలో రెవెన్యూ పరిపాలన మరింత సమర్థవంతంగా ఉండేందుకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం పలాసలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం, పలాస డివిజన్ అధికారుల సమావేశాన్ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ అధ్యక్షతన నిర్వహించనున్నారు. అలాగే అంటే జూలై 2 వ తేదీన టెక్కలిలో టెక్కలి డివిజన్ రెవెన్యూఅధికారుల సమావేశం జరుగనుంది. ఈ మేరకు వివరాలు తెలియజేస్తూ జిల్లా రెవెన్యూ అధికారి మారెళ్ళ వెంకటేశ్వరరావు ప్రకటన విడుదల చేశారు. సమీక్ష సమావేశాల్లో ప్రజలకు సంబంధించిన అంశాలపై చర్చించి, పరిష్కార మార్గాలు సూచించనున్నట్లు తెలిపారు.

# గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం భవనం శంకుస్థాపన

## పాల్గొన్న కలెక్టర్ విజయకృష్ణ, ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 29, మేజర్‌న్యూస్:** జిల్లా గ్రామ రెవిన్యూ అధికారుల సంఘ భవనం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ న్ ,మాజీ మంత్రి, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణతో పాటు సంఘం యూనియన్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.